ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 13 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 27 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




# రేపటి నుంచి భూ భారతి

- -మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా..
- -ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ, పరిశీలన
- -ఆరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా అమలు
- -తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టేలా లోగో
- -ఆరు నెలలపాటు ప్రతి రోజూ సమీక్ష
- -ప్రతి మండలంలో సదస్సులు నిర్వహించాలి
- -భూ భారతిపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- -రేపు శిల్పకళా వేదికలో పోర్టల్ ప్రారంభం
- -అత్యంత పేదలు.. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు
- -కమిటీల అనుమతితోనే లబ్ధిదారుల ఎంపిక
- -అనర్హులు దక్కించుకుంటే రద్దు చేయాలి
- -ఇందిరమ్మ ఇళ్ల సమీక్షలో ముఖ్యమంత్రి



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** భూభారతి లోగో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంత గొప్ప టెక్నాలజీ అయినా ప్రజలకు కనిపించదని, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా లోగోను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూపరిపాలనలో భాగంగా ఈ నెల 14న 'భూభారతి చట్టం-2025'తో పాటు అమలు మార్గదర్శకాలను ప్రభుత్వం అమల్లోకి తేనుంది. ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియను మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు. ఆ తర్వాత ఆరు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు. భూ సమస్యల పరిష్కారం, లావాదేవీల సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందుబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. శనివారం భూభారతి చట్టం-2025తోపాటు మార్గదర్శకాలపై అధికారులతో




## బీసీ బిల్లులపై 3 నెలల్లో
# నిర్ణయం!

- -గవర్నర్ పంపిన రెండు బిల్లుల మీద రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే అవకాశం
- -బిల్లులపై సుప్రీంకోర్టు తాజా తీర్పు ప్రభావం
- -ఆమోదించకపోతే కారణాలు చెప్పాలి
- -రాష్ట్రపతి న్యాయ సలహా కోరే చాన్స్
- -సుప్రీం తీర్పుతో బీసీలకు మేలు: పొన్నం



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులపై రాష్ట్రపతి (కేంద్ర ప్రభుత్వం) నుంచి మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం వెలువడే అవకాశం కనిపిస్తోంది. ఆయా రాష్ట్రాల గవర్నర్‌లు పంపే బిల్లులపై రాష్ట్రపతి గరిష్ఠంగా మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సిందేనంటూ

# ప్రజల అభిప్రాయం మేరకే పథకాలు

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివాసీలతో కలిసి సన్నబియ్యంతో భోజనం




**ములుగు, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** ప్రజల అభిప్రాయం మేరకే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. తిండి విషయంలో పేద, ధనిక తేడాలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ములుగు జిల్లాలో మంత్రి శనివారం పర్యటించారు. ములుగు మండలంలోని పలు గ్రామాలలో రూ.33కోట్లతో చేపట్టిన రోడ్లు, డ్రెయినేజీ, గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణ పనులను ప్రారంభించారు.అకాల వర్షాలకు పంటలు, ఇళ్లు దెబ్బతిని నష్టపోయిన గోవిందరావుపేట మండలంలోని రైతులకు నిత్యావసరాలు, కుటుంబానికి రూ.2,500 చొప్పున సాయం అందజేశారు. తాడ్వాయి మండలంలోని మొండెలతోగు గొత్తికోయగూడెంలో ఆదివాసీలు, విద్యార్థులతో కలిసి సన్నబియ్యంతో భోజనం చేశారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని ఆమె తెలిపారు.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

### మంచిర్యాల జిల్లాలో 43.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
### పలు ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్.. నేడు, రేపు వర్షసూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా పెరుగుతుండటంతో ఎండ వేడికి తట్టుకోలేక జనం ఏసీలను, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. వాతావారణశాఖ పలు ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. శనివారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కొండాపూర్‌లో అత్యధికంగా 43.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణశాఖ తెలిపింది. కుమరం భీం ఆసిఫాబాద్



### వైభవంగా హనుమాన్
# విజయయాత్ర

### హనుమాన్ చాలీసాతో హిందువులు ఏకం



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** హనుమాన్ విజయయాత్ర శనివారం భువనగిరి లో వైభవంగా సాగింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో కాషాయ జెండాలు ప్రదర్శిస్తూ జై శ్రీరామ్, జై హనుమాన్, భారత్ మాతాకీ జై నినాదాలతో డీజే పాటలకు నృత్యాలు చేస్తూ హనుమాన్ భక్తులు హోరెత్తించారు. అడుగడుగునా పలు సంఘాలు, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో విజయయాత్రకు స్వాగతం పలుకుతూ మజ్జిగ, నీరు, పులహోర ప్యాకెట్లు అందజేశారు. కాషాయ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీల అలంకరణలు, విజయ యాత్ర జోష్‌తో జిల్లా కేంద్రంలో పండుగ సందడి నెలకొం ది. స్థానిక హెచ్‌బీకాలనీ సమీపంలో గురు నిలయంలోని పెరుమాళ్ల ఆలయంలో పూజల అనంతరం ప్రారంభమైన యాత్ర పట్టణ ప్రధాన వీధు ల గుండా సాగి అంజనాద్రి ఆలయంలో ముగిసిం ది. డీసీపీ అక్షాంశ్ యాదవ్, వీహెచ్‌పి, బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్, బింగి భరత్‌కుమార్, బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి,

# బెంగాల్‌లో భారీగా హింస

### వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు హింసాత్మకం
### ముర్షిదాబాద్ జిల్లాలో ముగ్గురి మృతి


**కోల్‌కతా, ఏప్రిల్ 12:** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. పోలీసు వ్యాన్లు సహా పలు వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. భద్రతాదళాలపైకి రాళ్లు రువ్వారు. హింసాత్మక ఘటనల్లో ముగ్గురు మరణించగా, అనేకమంది గాయాలపాలయ్యారు. ముర్షిదాబాద్, మాల్దా, హూగ్లీ, దక్షిణ 24 పరగణా జిల్లాల్లో శుక్రవారం ఆందోళనకారులు రోడ్లును దిగ్బంధించి ఆందోళనలు నిర్వహించారు. శనివారం కూడా ప్రత్యేకించి ముర్షిదాబాద్ జిల్లాలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ జిల్లాలో ఇప్పటి వరకు 118 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఆందోళనల వల్ల న్యూ ఫరక్కా-అజీంగంజ్ సెక్షన్‌లో శుక్రవారం ఆరు గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో బెంగాల్‌లో వక్ఫ్‌చట్టాన్ని అమలు చేయబోమని సీఎం మమత పునరుద్ఘాటించారు. 'వక్ఫ్ చట్టాన్ని మేం చేయలేదు. అది కేంద్ర ప్రభుత్వం చేసింది.





### గుండెపోటుతో వనజీవి రామయ్య
# కన్నుమూత

### కోటికిపైగా మొక్కలు నాటి దేశ విదేశాల్లో ఖ్యాతి



**ఖమ్మం, ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్):** అశోకుడు మొక్కలు నాటించాడనే సంగతి పుస్తకాలకే ఎందుకు పరిమితమవ్వాలి? ఆ చొరవను మనం ఆచరణలోనూ చూపలేమా? అనే గొప్ప సామాజిక స్పృహ ఆయనది! బొమ్మలతో ఆడుకునే ఐదేళ్ల ప్రాయంలో పచ్చదనం మీద ప్రేమతో మొక్కలు నాటారాయన! మొక్కలు

# రేపటి నుంచి భూ భారతి

ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు పది రకాల లోగోలు ప్రదర్శించగా.. సీఎం సున్నితంగా తిరస్కరించారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా లోగోకు శనివారం రాత్రికల్లా తుదిరూపు కల్పించి ఆదివారం తనకు అందజేయాలన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. భూభారతిని ప్రారంభించడమే కాకుండా ఆర్నెల్లపాటు నిశితంగా గమనించాలని, రోజువారీ సమీక్ష చే సి, సంస్కరిస్తేనే భూభారతి ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. విజ్ఞప్తులను ఆన్‌లైన్‌లో కాకుండా నేరుగా మండల కార్యాలయాల్లో స్వీకరించడం, వాటిని ఏ విధంగా పరిష్కరించాలనే అంశాన్ని ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయాలని నిర్దేశించారు.

భూభారతిపై ప్రజలకు అవగాహన కల్పించాలి..

భూభారతి చట్టంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్లను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా భూభారతి పోర్టల్ ఉండాలని అధికారులకు సూచించారు. పైలట్ ప్రాజెక్టులో ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరించి పోర్టల్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలన్నారు. వెబ్‌సైట్‌తోపాటు యాప్‌ను పటిష్ఠంగా నిర్వహించాలని ఆదేశించారు. కాగా, రెండు గంటలకు పైగా జరిగిన సమీక్షలో భూభారతి కార్యాచరణ మార్గదర్శకాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సమీక్షలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్ఏ కార్యదర్శి మంద మకరంద్, భూ చట్టాల న్యాయనిపుణుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు. కాగా, భూభారతి చట్టాన్ని సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు శిల్పకళా వేదికలో ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు కొత్త చట్టం అమల్లోకి రానుంది. భూభారతి -2025 చట్టం, పోర్టల్ ప్రారంభ ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారిని నియమించారు. ప్రముఖుల బందోబస్తు బాధ్యతలను సైబరాబాద్ కమిషనర్‌కు అప్పగించారు. ప్రొటోకాల్, ఇతర ఏర్పాట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అప్పగించారు.

ఇందిరమ్మ ఇళ్లు అర్హులకే దక్కాలి: సీఎం

అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహసీల్దార్, ఎంపీడీవో, ఇంజనీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇళ్లు దక్కితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలిపి.. ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. శనివారం ముఖ్యమంత్రి తన నివాసంలో ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం మేరకు అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట కల్పించేందుకు సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని సూచించారు.

# బెంగాల్‌లో భారీగా హింస

అందువల్ల మీకు కావాల్సిన సమాధానాన్ని కేంద్ర ప్రభుత్వాన్నే అడగాలి' అని శనివారం 'ఎక్స్'లో మమత పోస్టు చేశారు. 'మన రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయడంలేదు. అయినా, ఈ ఆందోళనలు ఎందుకు?' అని మమత ప్రశ్నించారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ వద్దని ఆమె కోరారు. 'హింసాత్మక చర్యలను మేం క్షమించబోం. రాజకీయాల కోసం మతాన్ని దుర్వినియోగం చేయాలని కొన్ని రాజకీయపార్టీలు ప్రయత్నిస్తున్నాయి. వాటి ఉచ్చులో పడకండి' అని కోరారు. 'కొన్ని వర్గాల నుంచి ఆధారాలు లేని పుకార్ల వల్ల దురదృష్టఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది స్పష్టంగా దుండగుల పనే. ఇలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని కోరుతున్నా' అని డీజీపీ రాజీవ్ కుమార్ అన్నారు. కాగా, ముర్షిదాబాద్ జిల్లాలో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు జరిపిన కాల్పుల్లో ఇద్దరు గాయపడ్డారని, వారిద్దరూ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని శాంతిభద్రతల ఏడీజీ జావెద్ షమీమ్ చెప్పారు.

ఆందోళనకారులపై కఠిన చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ టీఎంసీ ప్రభుత్వాన్ని కోరారు. 'రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మైనారిటీ వర్గాలు చేపట్టే ఇలాంటి హింసను ఐదు నిమిషాల్లో అణచివేస్తాం. బుజ్జగింపు దోరణితో ఉన్న రాష్ట్ర పాలకులు తగిన చర్యలు చేపట్టడం లేదు' అన్నారు. రైల్వే ఆస్తుల ధ్వంసంపై జాతీయ దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. సమాజంలో అశాంతిని రేకెత్తించేందుకు జిహాదిస్టులు ముందస్తు ప్రణాళిక ప్రకారమే హింసకు పాల్పడ్డారని ఆయన 'ఎక్స్'లో ఆరోపించారు. సువేందు అధికారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు.. ముర్షిదాబాద్ జిల్లాలో కేంద్రబలగాలను రంగంలోకి దించాలని ఆదేశించింది. జస్టిస్ సౌమన్ సేన్, జస్టిస్ రాజా బసు చౌదరితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది.

తండ్రీకొడుకులు మృతి..

వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనల నేపథ్యంలో ముర్షిదాబాద్ జిల్లా శంషేర్‌గంజ్ ప్రాంతంలోని జఫ్రాబాద్‌లో ఇద్దరు వ్యక్తులు కత్తిపోట్లకు గురై మరణించారు. మృతులను తండ్రీకొడుకులుగా గుర్తించారు. వారు ఇంట్లోనే రక్తపు మడుగులో పడిఉన్నారని, శరీరాలపై అనేక కత్తిపోట్లు ఉన్నాయని, ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించారని పోలీసులు తెలిపారు. ఆందోళనకారులు తమ ఇంటిని లూటీ చేశారని, అనంతరం వారిద్దరినీ కత్తులతో పొడిచి వెళ్లిపోయారని మృతుల కుటుంబసభ్యులు చెప్పారు. కాగా, శంషేర్‌గంజ్ బ్లాక్‌లోని దులియా ప్రాంతంలో జరిగిన హింసలో ఒక వ్యక్తికి బుల్లెట్ గాయమైనట్టు పోలీసులు తెలిపారు.

# బీసీ బిల్లులపై 3 నెలల్లో నిర్ణయం!

తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తాజాగా తీర్పు ఇవ్వడమే ఇందుకు కారణం. మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాకపోతే.. అందుకు కారణాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్రపతి పంపిన ప్రశ్నలకు సమాధానం చెప్పే విషయంలో సహకారం అందించాలని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. ఒకవేళ సదరు బిల్లు రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్రపతి భావిస్తే.. దానిని సుప్రీంకోర్టు న్యాయ సలహాకు కూడా పంపించవచ్చు. కాగా, ఈ తీర్పు ప్రభావం తెలంగాణ రాష్ట్ర బిల్లులపై కూడా ఉంటుందని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులను గవర్నర్ ఇటీవలే రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన నేపథ్యంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయి. బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం కలిపి మొత్తం రిజర్వేషన్లు 67 శాతానికి చేరుకుంటున్నాయి. కానీ, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టంగా తీర్పు ఇచ్చింది. దీంతో బీసీ రిజర్వేషన్ల బిల్లులు సుదీర్ఘకాలంపాటు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంటాయని, వాటికి ఆమోదం లభిస్తుందా? లేదా? అనే అభిప్రాయం సర్వత్రా నెలకొంది. అయితే సుప్రీంకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో తెలంగాణ బీసీ బిల్లులపై ఏదో ఒక నిర్ణయం వెలువరించాల్సిన పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి ఏర్పడింది.

రాష్ట్రపతి నిర్ణయం తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకు!

బీసీ బిల్లులపై రాష్ట్రపతి ఒకవేళ నిర్ణయం తీసుకోకపోతే.. ఎందుకు ఆలస్యమవుతుందో కారణాలను రాష్ట్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా పంపించాలి. రాష్ట్రపతి పంపిన అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చి సహకరించాలి. రాష్ట్రపతి తన వద్ద ఉన్న బిల్లులను ఆమోదించడం, తిప్పిపంపడం, లేదంటే కొన్ని అంశాలపై లిఖితపూర్వకంగా వివరణ అడగడం, లేకుంటే రాజ్యాంగబద్ధత ఉందా? అని సుప్రీంకోర్టుకు లేఖ రాయడం.. వీటిలో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. కానీ, ఇందులో ఏదీ చేయకపోతే.. తమ బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రాష్ట్రపతి పెండింగ్‌లో పెట్టారంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంటుంది. అయితే రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదన్న సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు ఉన్నాయి. వీటిపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతి ఎదుట పలు అవకాశాలున్నాయి. అందులో ఒకటి.. తెలంగాణ గవర్నర్ పంపిన బిల్లులను తిప్పి పంపవచ్చు. లేదా అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్ వంటి న్యాయకోవిదుల సలహా తీసుకోవచ్చు. రిజర్వేషన్లు 50 శాతం దాటరాదన్న అంశం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పవచ్చు.

3 నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సిందే

రాజ్యాంగంలోని ఆర్టికల్ 141 ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుంది. రాష్ట్ర గవర్నర్ పంపిన బీసీ బిల్లులపై సైతం రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లు బీసీ బిల్లులను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చినా.. న్యాయసమీక్షకు నిలబడతాయనే గ్యారెంటీ లేదు. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉంటే తొమ్మిదో షెడ్యూల్‌లో ఉన్నా సరే వాటిపై న్యాయసమీక్ష చేయవచ్చునని 'ఐఆర్, కొహెలో' కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొంది. అందుకే తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లు 67శాతం అమలవుతాయని చెప్పలేం. తమిళనాడు 69 శాతం రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టినా సుప్రీంలో పిటిషన్‌లు దాఖలయ్యాయి. అవి పెండింగ్‌లో ఉన్నాయి.

– కె.రామకృష్ణారెడ్డి, మాజీ అడ్వకేట్ జనరల్

సుప్రీం తీర్పుతో బీసీలకు ఎంతో మేలు: పొన్నం

రాష్ట్రపతి తన వద్దకు వచ్చిన బిల్లులపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణకు, రాష్ట్రంలోని బీసీ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు నిర్దిష్ట కాలపరిమితిలోపు గవర్నర్లు, రాష్ట్రపతి కూడా ఆమోదం తెలపాలని సుప్రీంకోర్టు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి కూడా ఆమోదించాల్సిందేనని తెలిపారు.

రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయం కోరవచ్చు

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ గవర్నర్ పంపిన బీసీ బిల్లులపై ఏం చేయాలనే దానిపై రాష్ట్రపతి.. అటార్నీ జనరల్ అభిప్రాయం కోరవచ్చు. మరోవైపు రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి నేరుగా సుప్రీంకోర్టు సలహా కూడా కోరవచ్చు. 'ఇందిరా సహానీ' కేసులో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే అవకాశం ఉంది.

– బి.శివానంద ప్రసాద్, మాజీ అడ్వకేట్ జనరల్

# అభిషేక్ చేశాడు

హైదరాబాద్: ఇదీ సన్‌రైజర్స్ సత్తా.. అంటూ ఓపెనర్ అభిషేక్ శర్మ (55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్సర్లతో 141) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. రికార్డులను తిరగరాస్తూ సాగిన అతడి విధ్వంసానికి ఉప్పల్ స్టేడియం ఊగిపోయింది. కొడితే సిక్సర్ లేదంటే ఫోర్ అనే మాదిరిగా సాగిన బాదుడుకు, పంజాబ్ కింగ్స్ సాధించిన భారీ స్కోరు కూడా చిన్నబోయింది. దీంతో వరుసగా నాలుగు ఓటములకు చెక్ పెడుతూ రైజర్స్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 245 పరుగులు చేసింది. శ్రేయాస్ (82), ప్రభ్‌సిమ్రన్ (42), ప్రియాన్ష్ (34), స్టొయినిస్ (34 నాటౌట్) వేగం కనబర్చారు. హర్షల్‌కు నాలుగు, ఎషాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 18.3 ఓవర్లలో 2 వికెట్లకు 247 పరుగులు చేసి గెలిచింది. హెడ్ (66), క్లాసెన్ (21 నాటౌట్) రాణించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా అభిషేక్ నిలిచాడు.

ఏమా బాదుడు..?: 246 పరుగుల ఛేదనలో సన్‌రైజర్స్ ఏ దశలోనూ వెనక్కితగ్గలేదు. ఓపెనర్ అభిషేక్ శర్మ వాయువేగంతో పరుగులు రాబట్టగా.. అటు మరో ఓపెనర్ హెడ్ చక్కగా సహకరించాడు. పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఈ ఇద్దరూ వీరంగమే ఆడారు. అయితే 29 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అభిషేక్ క్యాచ్ అవుటైనా అది నోబ్‌గా తేలడంతో బతికిపోయాడు. ఇక పవర్‌ప్లేలో 83 రన్స్‌తో జట్టు ఛేదన వైపు వేగంగా సాగింది. ఎట్టకేలకు 13వ ఓవర్‌లో హెడ్‌ను చాహల్ అవుట్ చేయగా తొలి వికెట్‌కు 171 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ అదే ఓవర్‌లో సింగిల్‌తో అభిషేక్ 40 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి 'ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం' అంటూ ఓ పేపర్‌ను చూపాడు. వన్‌డౌన్‌లో క్లాసెన్ క్రీజులోకి వచ్చినా అభిషేక్‌దే హవా సాగింది. బౌండరీలతో హోరెత్తిస్తూ లక్ష్యాన్ని వేగంగా కరిగించాడు. చివరకు 23 బంతుల్లో 24 రన్స్ కావాల్సిన వేళ అర్ష్‌దీపకు చిక్కాడు. ఆ తర్వాత క్లాసెన్ బౌండరీల హోరుతో మరో 9 బంతులుండగానే మ్యాచ్ ముగిసింది.

పంజాబ్ దూకుడు: టాస్ గెలవగానే పంజాబ్ బ్యాటింగ్‌కు దిగగా.. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ శివాలెత్తారు. మధ్య ఓవర్లలో శ్రేయాస్, ఆఖర్లో స్టొయినిస్ ఫినిషింగ్‌కు పంజాబ్ అవలీలగా 220 స్కోరు దాటేసింది. అలాగే రైజర్స్ పేలవ ఫీల్డింగ్ కూడా భారీ స్కోరుకు దోహదపడింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ ప్రభ్ హ్యాట్రిక్ ఫోర్లతో ఆరంభమైంది. ఇక రెండో ఓవర్‌లో ప్రియాన్ష్ 6,4తో పాటు.. తర్వాతి ఓవర్‌లోనే అతడి 6,6,4తో జట్టు 18 బంతులకే 53 పరుగులతో వావ్ అనిపించింది. అయితే హర్షల్ ఓవర్‌లో సిక్సర్ బాదిన వెంటనే ఆర్య మిడ్ వికెట్‌లో నితీశ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆరో ఓవర్‌లో కెప్టెన్ శ్రేయాస్ సిక్సర్‌తో జట్టు పవర్‌ప్లేలో 89/1 స్కోరుతో నిలిచింది. కానీ తర్వాతి ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్‌ను కొత్త పేసర్ ఎషాన్ మలింగ అవుట్ చేశాడు. ఈ స్థితిలో శ్రేయాస్ బాధ్యత తీసుకుని రన్‌రేట్ తగ్గకుండా చూశాడు. నేహల్ (27)తో కలిసి మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించాడు. 12వ ఓవర్‌లో శ్రేయాస్ 6,4,6తో 20 రన్స్ సమకూరాయి. ఈ జోరుతో అతడు 21 బంతుల్లోనే తన ఫాస్టెస్ట్ ఫిఫ్టీని కూడా పూర్తి చేశాడు. వరుస ఓవర్లలో నేహల్ (27), శశాంక్ (2)ల వికెట్లను కోల్పోయినా శ్రేయాస్ దూకుడు తగ్గించలేదు. 17వ ఓవర్‌లో అతడి నాలుగు ఫోర్లతో జట్టు 200 దాటింది. అయితే తర్వాతి ఓవర్‌లో 5 పరుగులే ఇచ్చిన హర్షల్.. మ్యాక్స్‌వెల్ (3), శ్రేయాస్ వికెట్లతో ఝలక్ ఇచ్చాడు. కానీ ఆఖరి ఓవర్‌లో స్టొయినిస్ నాలుగు సిక్సర్లతో షమి ఏకంగా 27 రన్స్ సమర్పించుకున్నాడు.

స్కోరుబోర్డుజి

పంజాబ్: ప్రియాన్ష్ (సి) నితీశ్ (బి) హర్షల్ 36, ప్రభ్‌సిమ్రన్ (సి) కమిన్స్ (బి) మలింగ 42, శ్రేయాస్ (సి) హెడ్ (బి) హర్షల్ 82, నేహల్ వధేరా (ఎల్బీ) మలింగ 27, శశాంక్ (ఎల్బీ) హర్షల్ 2, మ్యాక్స్‌వెల్ (బి) హర్షల్ 3, స్టొయినిస్ (నాటౌట్) 34, జాన్సెన్ (నాటౌట్) 5, ఎక్స్‌ట్రాలు: 14బీ మొత్తం: 20 ఓవర్లలో 245/6బీ వికెట్ల పతనం: 1-66, 2-91, 3-164, 4-168, 5-205, 6-206బీ బౌలింగ్: షమి 4-0-75-0, కమిన్స్ 4-0-40-0, హర్షల్ 4-0-42-4, ఇషాన్ మలింగ 4-0-45-2, జీషన్ 4-0-41-0.

సన్‌రైజర్స్: హెడ్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) చాహల్ 66, అభిషేక్ (సి/సబ్) ప్రవీణ్ దూబే (బి) అర్ష్‌దీప్ 141, క్లాసెన్ (నాటౌట్) 21, ఇషాన్ (నాటౌట్) 9, ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 18.3 ఓవర్లలో 247/2బీ వికెట్ల పతనం: 1-171, 2-222బీ బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-37-1, జాన్సెన్ 2-0-39-0, యష్ ఠాకూర్ 2.3-0-40-0, మ్యాక్స్‌వెల్ 3-0-40-0, ఫెర్గూసన్ 0.2-0-1-0, స్టొయినిస్ 0.4-0-6-0, చాహల్ 4-0-56-1, శశాంక్ 2-0-27-0.



# రాష్ట్రంలో మండుతున్న ఎండలు

జిల్లా కౌటాల మండలంలో 43 డిగ్రీలు, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కొత్తపల్లిలో 42.3 డిగ్రీలు, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో 42.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది.

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో41.4 డిగ్రీలు, జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్‌లో 40.3 డిగ్రీలు, పెద్దపల్లి జిల్లా రామగుండం, మహబూబ్‌నగర్ జిల్లాలో 40 డిగ్రీలు, వనపర్తి జిల్లా కొత్తకోటలో 39.2 డిగ్రీలు, నారాయణపేట, నాగర్‌కర్నూలు జిల్లాల్లో 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ పేర్కొంది. కాగా.. ఆది, సోమవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి, నాగర్‌కర్నూలు, ములుగు, భూపాలపల్లి, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 14 నుంచి ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది

## వైభవంగా హనుమాన్ విజయయాత్ర

తంగెళ్లపల్లి రవికుమార్, మునిసిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్లు, నర్ల నర్సింగరావు, మాయ దశరథ, తదతరులు పూజలు చేసి జండా ఊపి యాత్రను ప్రారంభించారు.

హిందువులను ఏకం చేసే హనుమాన్ చాలీసా పారాయణం

ప్రతీ శనివారం ఆలయాల్లో చేసే హనుమాన్ చాలీసా పారాయణం హిందువులను ఏకం చేస్తుందని రామకథ ప్రముఖ్ అడికే కార్తీక్ అన్నారు. భువనగిరి హనుమాన్ విజయయాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హిందుత్వంపై జరుగుతున్న పలు రకాల దాడులను యువత తిప్పి కొట్టాలన్నారు. దేశభద్రత, సమగ్రతకు ఏకైక మార్గం హిందువుల ఐక్యతేనన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్, చందా మహేందర్‌గుప్తా, వీహెచ్‌పి జిల్లా వర్కిం గ్ ప్రెసిడెంట్ పోలా శ్రీనివాసగుప్తా, కార్యదర్శి సుక్కల శ్రీశైలంయాదవ్, కోశాధికారి చామ రవీందర్, పట్టణ అధ్యక్షుడు కే సహదేవ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ సాల్వేరు వేణు, సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ కేమోజు మల్లిఖార్జునచారి, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు డీఎన్ చారి, భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం, నీలం రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వనజీవి రామయ్య కన్నుమూత

నాటేందుకు ఖర్చుల కోసం కొంతభూమిని అమ్మేందుకూ వెనుకాడలేదాయన! పుటుక నీది.. చావు నీది బతుకంతా దేశానిది అని కాళోజీ అంటే.. బతుకంతా ప్రకృతి సేవలోనే గడిపి.. మొక్కలు నాటడాన్ని, వాటిని పరిరక్షించడాన్నే కర్తవ్యంగా భావించి.. ఏకంగా కోటికిపైగా మొక్కలు నాటి వనజీవిగా పేరొందిన దరిపల్లి రామయ్య (79) కన్నుమూశారు. శనివారం ఉదయం గుండెపోటుతో ఆయన నిద్రలోనే మృతిచెందారు. ఆయన స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి. దరిపల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు 1946 జూలై 1న రామయ్య జన్మించారు. ఐదేళ్ల వయసు నుంచే మొక్కలు నాటేవారు. ముత్తగూడెంలో ప్రాథమిక విద్య పూర్తిచేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోవడంతో పశువుల కాపరిగా మారారు. 1967లో జానమ్మను పెళ్లి చేసుకున్నారు. రామయ్య దంపతులకు కుమారులు సైదులు, సత్యనారాయణ, కనకయ్య, కూతురు సైదమ్మ ఉన్నారు. సైదులు, సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందారు. రామయ్య కుటుంబానికి గతంలో ఏడెకరాల భూమి ఉండేది. మొక్కలు నాటేందుకు ఖర్చులకోసం మూడెకరాలను రామయ్య అమ్మారు. రహదారుల వెంట మొక్కలు నాటుతూ, రోడ్ల వెంట ఉన్న చెట్ల వద్ద కాయలు ఏరి వాటి నుంచి వచ్చిన గింజలను ఖాళీస్థలాలు, కొండలపై జల్లుతూ ఉండేవారు. ఎవరైనా మొక్కలు కావాలని ఆయన దగ్గరకు వెళితే ఉచితంగానే గింజలు, మొక్కలను అందించేవారు. పచ్చదనంపై విస్తృత ప్రచారం చేయడమే కాకుండా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, 'వృక్షో రక్షతి రక్షితః' అంటూ నినాదాలు రాయడం చేసేవారు. ఇంట్లో గిన్నెలు, పాత్రలు, బీరువాలు, గోడలు ఎక్కడైనా ప్రకృతికి సంబంధించిన నినాదాలే రాసేవారు. తన కుమారుడు, కూతురు పెళ్లిళ్ల శుభలేఖపై కూడా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించాలని నినాదాలను ముద్రించారు.



# జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్‌దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12/ తల్లాడ (అక్షరంన్యూస్)



ఏన్కూరు మండల కేంద్రం గార్లఒడ్డు గ్రామంలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజేష్ నాయక్ మాట్లాడుతూరైతులు పండించుకున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి,ఏ ఒక్క రైతు నష్టపోకుండా అట్టి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి,
రైతు ఆత్మహత్యలను నివారించాలి, కుటుంబాలను సంపూర్ణంగా ఆదుకోవాలి.లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ . రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మాట్లాడుతూ..రైతులు పండించిన వరి పంటను అన్ని గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించి బోనస్ ఇస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేయాలి, మరియు అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి. సిండికేట్ అయిన జిల్లా మార్కెట్ %ఒ% వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, ట్రేడర్స్, వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి, తప్పు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా తగిన చర్యలు తీసుకొని, రైతులు తాము పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి.మిర్చి %-% మిర్చి ట్రేడర్స్ నాణ్యత లేదని సాకులు చెపుతూ, కొనుగోలులో జాప్యం చేయడం వలన యార్డులో మిర్చి నిల్వలు పెరిగిపోయి రైతులకు నిరాశ కలిగించి, రోజులు గడిచిన తర్వాత రైతులు చేసేది ఏమీ లేకపోవడంవలన దళారులకు తక్కువ ధరకు మిర్చి విక్రయించడం వలన రైతులకు తీవ్ర నష్టం కలుగుతున్నది. ఎండనక వాననక రాత్రింబవళ్ళు రైతులు కష్టించి పండించిన మిర్చి పంట దళారుల దోపిడీకి గురి అవుతున్నందున, ప్రభుత్వం అట్టి పంటకు గిట్టుబాటు ధరకల్పించి, ప్రభుత్వమే ఆ పంటను రైతుల వద్ద కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. పత్తి %-% పత్తి చేతికి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన అంశం %-% పత్తి లారీ లోడ్ మార్కెట్ సెస్ కట్టించుకోకుండా రైతుల నుండి డీలర్లు పత్తి కొనుగోలు చేసినట్టు చూపిస్తూ వేరే రాష్ట్రాలకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనిని ప్రభుత్వం అరికట్టాలి.

ఎస్ టి ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి.ఎస్ టి ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14% పెంచాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.మైదాన ప్రాంతంలో ఎస్ టి (గిరిజనులు) కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ.టి.డి.ఏ. ఏర్పాటు చేయాలి.ఋుప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ %+.నా.వీం.చీశీ%.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలినూతనంగా ఏర్పాటైన ఎస్ టి తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి.ఎస్ టి ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి.ఎస్ టి ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.ఎస్ టి ల పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలినిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు.బానోత్. బద్రు నాయక్.రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. దశరథ్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రధాన కార్యదర్శి. గూగులోతు. కుశ నాయక్. నారీమణుల జిల్లా అధ్యక్షురాలు. భూక్య ఉపేంద్ర బాయి. జ్యోతిబాయి. స్పందన త్రివేణి బాయి. విజయ. సీనియర్ నాయకురాలు. లక్ష్మి. పందుల లక్ష్మి. స్వాతి. జిల్లా నాయకులు. బానోతు నందు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ వైద్యులు వీరభద్రాచారికి అరుదైన గౌరవం ..

## సాంప్రదాయ పారంపర్య వైద్యానికి అంతర్జాతీయ సదస్సులో దక్కిన అవార్డు ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరానికి చెందిన రామడుగు వీరభద్రాచారి కి అరుదైన గౌరవం దక్కింది.
గత మూడు రోజులుగా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో సాంప్రదాయ ఔషధ ఆధునిక పరిజ్ఞాన సహజ ఆరోగ్య రక్షణ సమగ్రత సమ్మేళనము అంతర్జాతీయ సదస్సు బోటనీ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సదస్సులో దేశ విదేశాలకు చెందిన అతిధులు, శాస్త్రవేత్తలు, పలు రాష్ట్రాలు లకు చెందిన ప్రతినిధులు సాంప్రదాయ వైద్యులు, ప్రొఫెసర్లు, పారంపర్య వైద్య మహా సంఘం సభ్యులు పాల్గొన్నారు. 46 సంవత్సరాల వయసు కలిగిన ఓ మహిళా పేషెంట్ కు గత నాలుగు సంవత్సరాలుగా ముక్కునుండి నిరంతరాయంగా ద్రవం కారుతోంది. ఎన్నో ఆసుపత్రులు తిరిగి వైద్యం చేయించుకున్నారు,మూడు సర్జరీలు చేయబడినా ఏ మాత్రం ఉపశమనం లభించలేదు. ఖమ్మం నగరానికి చెందిన సాంప్రదాయ వైద్యులు రామడుగు వీరభద్రాచారి పారంపర్య వైద్యకిగానూ గత నలభై సంవత్సరాల నుండి సాంప్రదాయ వైద్యానుభవం తో ఈ వ్యాధికి పదిరోజుల్లో తొంభై శాతం,ముప్పై రోజుల్లో నూరు శాతం ఉపశమనం కల్పించారు. ఈ అద్భుత వైద్యానికి ప్రజెంటేషన్ కు గుర్తింపుగా శ్రీ వేంటేశ్వరా విశ్వ విద్యాలయం,తిరుపతిలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో సంప్రదాయ వైద్యానికి ఓవరాల్ అవార్డును అందజేశారు.ఈ అవార్డును ముఖ్య అతిథి ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సిహెచ్.అప్పారావు , గౌరవ అతిధి యూనివర్సిటీ రిజిస్టర్ ఎం భూపతి నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జే కామాక్షమ్మ, బోటనీ డిపార్ట్మెంట్ ఎస్ వి యు , కన్వీనర్లు ప్రొఫెసర్ ఎం నాగలక్ష్మి దేవమ్మ, డాక్టర్ కామేశ్వర బద్రి, యు ఎస్ ఏ డాక్టర్ ఎం ఎం కేశవులు చేతుల మీదుగా రామడుగు వీరభద్ర చారి అవార్డును స్వీకరించారు.



వీరభద్ర చారిని దేశ విదేశాలకు చెందిన అతిధులు, శాస్త్రవేత్తలు, ప్రశంసించి శాలువా మెమొంటో తో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులు డాక్టర్ శ్రీనివాసరావు, పారంపర్య వైద్య మహా సంఘం ఏపీ అధ్యక్షులు వైద్య ఎం వేణుగోపాల్ రెడ్డి, సాంప్రదాయ ఎముకల నిపుణులు పుత్తూర్, వైద్య ఎస్ చంద్రశేఖర్ రాజు, పారంపర్య వైద్య మహా సంఘం తెలంగాణ అధ్యక్షులు వైద్య యత్రి మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వీరుడికి ఘన నివాళి...

## వనజీవి రామయ్యకు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నివాళులు.
## ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి అర్పణ...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

ప్రకృతి ప్రేమికుడు, అడవుల రక్షకుడు, ప్రజల పట్ల అపారమైన మమకారం కలిగిన వనజీవి రామయ్య మరణ వార్త సర్వత్రా విషాదాన్ని నింపింది. ప్రకృతితో మమేకమై, జీవాన్ని వృక్షంగా మార్చుకున్న ఆ మహామనీషికి సమాజం శనివారం ఘనంగా నివాళులర్పిస్తోంది.ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వనజీవి రామయ్య భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.రెడ్డిపల్లి గ్రామంలోని రామయ్య స్వగృహానికి చేరుకున్న కోటేశ్వరరావు , పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన, "వనరామయ్య ఈ భూమిపై మానవత్వానికి, ప్రకృతికి జీవ మూర్తిగా నిలిచిన అరుదైన వ్యక్తి. ప్రకృతిని భగవంతుడిలా ఆరాధిస్తూ, తాను ఊపిరాడే ప్రతి క్షణాన్ని చెట్లతో అనుసంధానించారు. ఖమ్మం జిల్లా గర్వించదగ్గ వ్యక్తి ఆయన," అన్నారు.



**మానవత్వానికి, ప్రకృతికి ప్రతీక జీవితమే రామయ్య..**

వనజీవి రామయ్య అడవి అడుగులో అడుగువేసి, వృక్షాన్ని వేదంగా భావించి, చెట్టుకు జీవం పోసిన మహానుభావుడని నేతలు కొనియాడారు. అడవుల్లో చెట్టును నాటడం, వాటిని పరిరక్షించడం ద్వారా ఆయన ప్రకృతి పరిరక్షణకు ప్రతీకగాని, ప్రస్తుతం ఉన్న పర్యావరణ సంక్షోభ సమయంలో ఆయన జీవితమే మార్గదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**సమాజానికి స్ఫూర్తి కలిగించిన జీవితం**

వనజీవి రామయ్య సేవలు సామాన్యులను మాత్రమే కాదు, రాజకీయుల్ని కూడా చైతన్యపరిచేలా ఉండేవని నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. "ప్రపంచం లోపల కొత్త అభివృద్ధి పేరుతో ప్రకృతిని విధ్వంసం చేస్తుంటే%% ఒక వ్యక్తి మాత్రం చెట్టును కాపాడటం కోసం తన జీవితాన్నే వినాంగా మార్చుకున్నాడు. ఇది చిన్న విషయం కాదు. ఇది భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప బోధన," అన్నారు.
నెల్లూరి వెంట భారతీయ జనతా పార్టీ నాయకులు సున్న రవికుమార్, భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, గుత్తా వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు , బి నాగరాజు, కోటమర్తి సుదర్శన్, వీరెల్లి లక్ష్మయ్య, రవీందర్, అల్లిక అంజయ్య, బేకుమట్ల వీర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్ వన్ ర్యాంకర్ లక్ష్మీ సాహితిని అభినందించిన...సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 12 వైరా (అక్షరంన్యూస్)

వైరా పట్టణం-చెందిన సంగెపు వెంకటేశ్వర్లు కూతురు సంగెపు లక్ష్మి సాహితి గ్రూప్ వన్ ర్యాంకు సాధించడం పట్ల శనివారం వైరాలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా రైతు సంఘం నాయకులు తండు సోమయ్య డొక్కల కృష్ణ కొండ రామకృష్ణ మండల కార్యదర్శి యామాల గోపాలరావు చల్లా రామకోటయ్య అడప కృష్ణయ్య దా, సంగెపు కృష్ణ లు. గ్రూప్ వన్ ర్యాంకర్ లక్ష్మిసాహితి ని అభినందించి శాలువా తో సన్మానించారు, లక్ష్మిసాహితిని ఆదర్శం తీసుకొని యువత భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారు పేర్కొన్నారు లక్ష్మి సాహితి గ్రూప్ వన్ ర్యాంకు సాధించడం ఎంతోమందికి ఆనందాన్ని కలిగించిన కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.



# నంబూరు మధు కి ఘన నివాళి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12/ వైరా (అక్షరంన్యూస్)
ప్రముఖ వ్యాపారవేత్త నంబూరు మధు మొదటి సంవత్సరీకం సందర్భముగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, రామారావు తదితరులు ఉన్నారు.

# వైరా రింగ్ రోడ్డు వద్ద రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి..సిపిఐ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/12 వైరా (అక్షరంన్యూస్)
వైరా రింగ్ రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై గుంటలకు మరమ్మతులు చేపట్టాలంటే శనివారం రింగ్ రోడ్డు వద్ద సిపిఐ నిరసన తెలిపింది. సిపిఐ నాయకులు గుంటల వద్దకు వెళ్లి జెండాలు పట్టుకొని ఇలా గుంటలు ఉంటే ప్రయాణం చేసేది ఎలా అంటూ అధికారులు ప్రశ్నించారు. సందర్భంగా సిపిఐ నాయకులు యర్రబాబు యమల గోపాలరావు మాట్లాడుతూ అధికారులు వెంటనే గుంటలను మరమ్మతులు చేపట్టాలి లేకపోతే ప్రమాదాలు జరిగే విధంగా గుంటలు ఉన్నాయని, ఎలాంటి ప్రమాదం జరిగిన పెద్ద ఎత్తున నష్టం జరిగిద్దని వారు అన్నారు. ఇంత పెద్ద గుంటలు రోడ్డుపై ఏర్పడితే అధికారులకు కనిపించడం లేద అని ప్రశ్నించారు. ప్రజలు ఈ గుంటల్లో వాహనాలు నడపాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో పలువురు కీ స్వల్ప గాయాలు అయిన సంఘటన కూడా వారు గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు ,గారపాటి అశోక్ ,కొండ ,షరీఫ్ ,ఆళ్ల రాంబాబు, మధు, బండారిపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి
జిల్లా ఎస్పీ : రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 12/అక్షరం న్యూస్:
పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి చాలని కేసుల నమోదు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు శనివారం ఎల్లారెడ్డి పోలీసు స్టేషన్ ను ఆకస్మికతనిఖీ రికార్డులను పరిశీలించారు పోలీస్ స్టేషన్ ఆవరణను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవం గా వ్యవహరించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ ని ర్యహిస్తూ అనుమానితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని అన్నారు హను మాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా హనుమాన్ జయంతి ర్యాలీ రూటు గురించి తెలుసుకొని తగు సూచనలు ఇచ్చారు అనంతరం సిసి కెమెరాల పనితీరు ను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తంలో కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారుఈకార్యక్రమంలో ఆయనతోపాటు డీ ఎస్పీ శ్రీనివాస్ రావు సీఐరవీందర్ నాయక్ సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఎస్సై మహేష్ తాడ్వాయి ఎస్సైకొండల్ రెడ్డి పోలీ సు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కీర్తిశేషులు స్వర్గీయ నంబూరు మధుకు అశ్రునివాళి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 వైరా (అక్షరంన్యూస్)

వైరాలో జరిగిన కీర్తిశేషులు స్వర్గీయ నంబూరు మధుసూదన్ రావు సంవత్సరీకాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించిన అనంతరం వారి శ్రీమతికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జిల్లా గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా గవర్నర్ (ఎలెక్ట్ )మదన్మోహన్ రెడ్డి విజిఐ %×% కె.వి.ప్రసాద్, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు పిడిజి ఎస్ డాక్టర్ కాప మురళీకృష్ణ, డాక్టర్ యానాల మోహన్ రెడ్డి ,జీఎస్టి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు కోశాధికారి మరకంటి రాంగోపాల్ పాటుగా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు విజయ రాణి, కుమార్తెలు శైలజ ,సంధ్య అల్లుళ్లు భరత్, గౌతమ్ సోదరులు నంబూరు శ్రీనివాసరావు మనవళ్లు మనవరాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో చదివి గ్రూప్ 1 ఆఫీసర్ గా ఎంపిక కావడం.

### నేటి తరం యువతకు ఆదర్శం.....
### పీఆర్టీయు ఖమ్మం జిల్లా రథసారథి యలమద్ది వెంకటేశ్వర్లు వైవి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ 12వైరా (అక్షరంన్యూస్)**

వైరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగర్ల్స్ లో సోషల్ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న శిరీష గారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలల గ్రూప్ వన్ ఆఫీసర్గా ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ,వైరా మండల శాఖల ఆధ్వర్యంలో పాఠశాలలో శిరీష ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైనపిఆర్ టి యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి ఎదగటం అనేది నిజంగా నేటితరం యువతకు ఆదర్శం అని శిరీష కృషిని కొనియాడారు. గరికపాడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ మాట్లాడుతూ నా శిష్యురాలు గ్రూప్ వన్ ఆఫీసర్గా ఎంపిక కావడం నాకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి, పిఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.సత్యనారాయణ, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు నాగబత్తిని స్వప్న, ప్రేమ్ లీలా, పిఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ అమృత కుమార్, ఉపాధ్యక్షులు



కట్టా.శేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రెబ్బా.శ్రీనువాసరావు, సోమ్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లేశ్వరి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి..

### ఎన్ వి రాకేష్ పి వై ఎల్ జిల్లా కార్యదర్శి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇలా అన్నారు. శని ఆది సోమవారాలు సెలవులు కావడంవల్ల మరియు సైట్ ఓపెన్ కాకుండా ఇబ్బందులు పెడుతున్న దృశ్య అనేక రోజులుగా . యువత ఈ పథకానికి అప్లై చేసుకోవడం కోసం రోజులుగా ఎదురు చూస్తున్న సైట్మొరాయించటం వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశం దొరుకుతుంది. ఈ సేవ కేంద్రాలు తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు పడి కాపులు కాస్తున్నారని ఆయన అన్నారు. ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకున్న అవకాశాన్ని కల్పించాలని కోరారు రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలని కోరారు. ఆఫ్లైన్లో దరఖాస్తులు ఇచ్చే అవకాశాన్ని కల్పించలని కోరారు. ప్రభుత్వ స్పందించి తేదీని పొడిగించకపోతే నిరుద్యోగుల తరపున పెద్దఎత్తైన ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ పథకాన్ని పంపిణీ లో దళారీలు రాజకీయ పార్టీలు నేతలకు అవకాశం లేకుండా పారదర్శకంగా అందించాలన కోరారు.

# చత్తీస్ ఘడ్ దండకారణ్యంలో పేలిన తూటా

- **బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్...**
- **ముగ్గురు మావోయిస్టులు మృతి...**
- **ఆయుధాలు,మందుగుండు సామాగ్రి స్వాధీనం...**
- **నక్సల్స్ రహిత సమాజం కోసం బలగాల అడుగులు...**

చర్ల, ఏప్రిల్ 12, : 2026 మార్చి చివరి నాటికి దేశంలో నక్సల్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా చేసుకున్న కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర బలగాలు చత్తీస్ ఘడ్ రాష్ట్ర దండకారణ్యాన్ని జల్లెడ పడుతూ మావోయిస్టుల నిర్మూలనే ధ్యేయంగా ముందుకు సాగుతూ పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టులను తుద ముట్టిస్తున్నారు.దానిలో భాగంగా శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో పోలీసు బలగాలు ముగ్గురు మావోయిస్టులను హతమార్చి, నక్సల్స్ రహిత సమాజం కోసం ముందడుగులు వేస్తున్నాయి.

: చత్తీస్ ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, ఇంద్రావతి అటవీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం ఉదయం చత్తీస్ ఘడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా పరిధిలోని నేషనల్ పార్కు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం మేరకు బీజాపూర్ డి ఆర్ జి, దంతేవాడ డి ఆర్ జి, ఎస్ టి ఎఫ్, సిఆర్పిఎఫ్, కోబ్రా 210, 202 బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా తారసపడిన మావోయిస్టులు పోలీసుల పైకి కాల్పులు జరపడంతో పోలీసులు సైతం ఎదురు కాల్పులు జరిపినట్లు, సుమారు మూడు గంటల పాటు ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్లు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ముగ్గురి మృతదేహాలలో ఇద్దరినీ గుర్తించినట్టు మిగతా ఒకరిని గుర్తించాల్సి ఉందని ఆయన తెలిపారు.అలాగే



సంఘటనాస్థలం నుండి 12 బోర్ రైఫిల్స్, సింగిల్ షాట్ రైపిల్స్, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మావోయిస్టుల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గత సంవత్సరం నక్సల్స్ నిర్మూలనే ధ్యేయంగా పనిచేసిన భద్రతా బలగాలు అదే ఉత్సాహంతో 2025 సంవత్సరంలో కూడా బస్తర్ డివిజన్ పరిధిలో మావోయిస్టుల నిర్మూలన ధ్యేయంగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. గడిచిన 102 రోజుల్లో బీజాపూర్ జిల్లాలో 86 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 173 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని, 179 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు.ఇదంతా భద్రతా బలగాల సమిష్టి కృషి ఫలితంగానే సాధ్యమైందని తెలిపారు.

## అప్జల్ ఆశయాలను కొనసాగిస్తాం - పోతినేని, నున్నా



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరంలో పార్టీ విస్తరణకు ముందు భాగంలో వున్న ఎస్ కె అఫ్జల్ ఆశయాలను ముందుకు తీసుకొనివెళ్తాము అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు తెలిపారు. అనారోగ్యంతో శనివారం మరణించిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ కె అఫ్జల్ మృతదేహానికి పార్టీ నాయకులు జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని, నున్నా మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి ఎస్ ఎఫ్ ఐ సంఘంలో అఫ్జల్ పనిచేస్తూనే విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేశాడని తెలిపారు.అనేక ప్రజా సమస్యలపై అనేక ఆందోళనలు పోరాటాలుచేసిన ఘనత అఫ్జల్ కు వుంది అని తెలిపారు. పేద ముస్లిం వర్గాలు కోసం అనేక పోరాటాలు చేశారని, ఖిల్లా ప్రాంతంలో పార్టీ విస్తరణకు చాలా ప్రయత్నాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు ఎం ఏ జబ్బార్, బండారు రమేష్, ఎం సుబ్బారావు , ఎస్ కె మీరా సాహిబ్, ఎస్ కె నాగులు మీరా, ఎండి ఖమర్ , షౌవకత్ ఆలీ , శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్

**ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను**
**హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి**
**దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష, విద్వేషాలు**
**రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకులపట్ల అప్రమత్తంగా ఉండాలి**
**దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలు, మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి**
**సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను**
**కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రంపై తిరగబడాలి**
**భగత్ సింగ్ వర్ధంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి**
**సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నినదిద్దాం**
**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సుజాతనగర్ లో భారీ ర్యాలీ**



**కొత్తగూడెం ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్బర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు.



ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పెంచాలి..!



**కొత్తగూడెం ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫహీమ్ దాదా కోరారు, అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు తీవ్రంగా రోజుల తరబడి ఇబ్బందులు పడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు, దీన్ని బట్టి చూస్తే మీరు ఉద్యోగ సమస్య ఉద్యోగ ఉపాధి అవకాశం లేని వారు ఎంత ఉన్నారో అర్థమవుతుందన్నారు నీరు ఉద్యోగులకు దాదాపు పది రోజులైనా గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని ఇదేమిటని తాసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలన్నా నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందన్నారు కొన్ని బ్యాంకులకే ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్తగా బ్యాంకులు అకౌంట్లు తీసుకోవడానికి సమయం పడు తుందని దరఖాస్తు స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తాసి ల్దార్ కార్యాలయాల వద్ద బ్యాం కుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తరచు సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు వారసగా నేటి నుంచి మూడు రోజులు పాటు బ్యాంకు సెలవల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యను అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఇంకో వారం రోజులపాటు దరఖాస్తు తేదీనే పొడిగించాలని కోరారు.

# కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభలో వక్తలు ఉద్ఘాటన....

**భద్రాచలం , ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

ఏజెన్సీ ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట (ఎమ్మెల్యే కాలనీలో ) పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ కుంజ బొజ్జి

భద్రాచలం నియోజకవర్గం లో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నీతి,నిజాయితీలతో ఆదర్శవంతంగా నిర్వహించారని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం చేయడం ద్వారా వాటి పరిష్కారం కోసం పోరాటాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కుంజ బొజ్జి గారి స్ఫూర్తితో నిరంతరం వర్గ పోరాటాలు కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలని పిలుపునిచ్చారు.. ముందుగా కామ్రేడ్ కుంజా బుజ్జి గారి స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా బొజ్జి గారి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాల వేశారు.

అనంతరం నాయకులు కార్యకర్తలు పూలు వేసి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మచారి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా పార్టీ సీనియర్ నాయకులు జివిస్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ప్రసాదరావు,కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్,
డి సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్,
డి రాఘవయ్య, ఉస్తేలాజ్యోతి, కుంజాశ్రీనివాస్,సంద్ర భూపేంద్ర, డి కనక శ్రీ,చొక్కా మాధవరావు, చాట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు...



# గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమం విజయవంతం

**భద్రాచలం , ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం 17వ వార్డులో నిర్వహించిన గావ్ చలో %-% బస్తీ చలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రజలను కలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా, రేషన్ షాపు వద్ద గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన పథకానికి సంబంధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోతో కూడిన బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. రేషన్ షాపులో ఈ బోర్డు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, రేషన్ షాపు వారిని హెచ్చరించారు. తక్షణమే బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కుంజా ధర్మా మాట్లాడుతూ, "కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి గరీబ్ అన్నా కళ్యాణ్ యోజన ద్వారా నెలకు 5 కేజీల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తోంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జి సీనియర్ నాయకులు మునిశెట్టి రామ్ మోహన్ రావు, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా నాయకులు మునిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. రేషన్ అందుకుంటున్న లబ్ధిదారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వనజీవి'కి జోహార్లు..

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం..**

ఖమ్మం )స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

పద్మశ్రీ వనజీవి (దర్పల్లి) రామయ్య మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఆయన భౌతికకాయాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు శనివారం సందర్శించారు. లక్షలాది మొక్కలకు జీవం పోసి ప్రాణికోటికి ప్రాణవాయువును అందించిన వనజీవి రామయ్య అనంత వాయువుల్లో కలవటం కలచి వేస్తోందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలు నివాళులు అర్పించారు. ప్రకృతి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ధన్యజీవి వనజీవి అని పేర్కొన్నారు. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని రామయ్య, జానకమ్మ దంపతులు తమ తలపాగాగా ధరించి పర్యావరణ హితం కోసం పాటుపడిన తీరు పద్మశ్రీని సాధించి పెట్టినా.. ఇలాంటి పురస్కారాలు ఎన్ని ఇచ్చినా తక్కువేనని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్యం చేసింది. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కంపూడి కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, యేగినాటి మాధవరావు, షేక్ జానీపాష, యాకేష్, అర్షద్, శరత్, గణేశ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## వనజీవి రామయ్యకు టీయూడబ్ల్యూజే. టీజేఎఫ్ నివాళి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 ( అక్షరంన్యూస్)

ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మృతికి సంతాపం తెలిపిన టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) బృందం.. జిల్లా కార్యదర్శి చిర్రా రవి, యూనియన్ జాతీయ కమిటీ సభ్యులు సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ఉదయ్ పాలేరు డివిజన్ కార్యదర్శి ఉపేందర్ నాగరాజు కెమెరా మెన్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు

## వనజీవికి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నేతలు..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటి హరిత వనాల పెంపుకు పునాదులు వేసిన వనజీవి రామయ్యకు టియుడబ్ల్యూజే( ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా వాసిగా

ఈ ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి ఇతరులకు మొక్కలు నాటడం పై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దరిపల్లి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి వనజీవి రామయ్య భౌతికకాయానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్లు తో పాటు , జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు కవి, రచయిత ప్రసేన్ , గోసుల నాగేశ్వరరావు, సుధాకర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు..


**వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కోటి మొక్కల ప్రదాత.... పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని టిజీ ఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు పేర్కొ న్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వనజీవి రామయ్య మృతి..మాజీ ఎంపీ నామ సంతాపం..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





## బేతుపల్లి అంకమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తుమ్మల..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి మండల పరిధిలోని బేతపల్లి గ్రామంలో అంకమ్మ తల్లి తిరుణాల ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అంకమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి పూర్ణకుంభముతో స్వాగతం పలికారు అనంతరం కమిటీ సభ్యులు మంత్రి తుమ్మల ని సన్మానించారు మంత్రి తుమ్మల వెంట సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు మండల బేతపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు ఆలయ కమిటీ సభ్యులు చల్లగుండ్ల లోకేశ్వరరావు అజయ్ బాబు కొప్పుల శ్రీను సాంబశివరావు కొప్పులు ప్రవీణు తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా వీరహనుమాన్ శోభయాత్ర

- డీజే తో యువకుల నృత్యాలు
- నూతనోత్సవంతో భక్తుల నినాదాలు
- గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన డిఎస్పి సుంకరి శ్రీనివాసరావు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 12/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతినీ పుష్కరించుకుని హనుమాన్ దేవాలయాలలో పండితుల మంత్రోచ్చారణతో ఆలయాలు మారుమో గాయి ఈ సందర్భంగా హనుమాన్ ఆల యాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు అనంతరం పప్పు హ నుమాన్ ఆలయం వద్దశోభాయాత్ర ను పు రస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి శ్రీరా ముని విగ్రహానికి అలంకరించారు ఈ శోభా యత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రుజై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో పట్టణమంతామారుమ్రోగిందియువకులు శోభాయాత్రలో చుట్టుపక్కల గ్రామాల నుం డి వచ్చినయువకులు కాషాయజెండాలను ఎగరవేస్తూ టాపాకాయలు పేలుస్తూయువ కులు కాషాయధారణతో డిజె సౌండ్ ల మ ధ్య నృత్యాలు చేస్తూ జై వీర హనుమాన్ జై జై రామ్ నినాదాలతో హోరెత్తించారుఈ కా



ర్యక్రమాన్ని వీక్షించేందుకు మహిళలు యు వతులు యువకులు పెద్ద ఎత్తున తరలివ చ్చారు శోభాయాత్ర సందర్భంగా ర్యాలీ జ రిగే రూట్లలో ఎలాంటి అవాంఛనీయసంఘ టనలు డి.ఎస్.పి శ్రీనివాస్ఆధ్వర్యంలో స ర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ఎల్లా రె డ్డి ఎస్సై బొజ్జ మహేష్ తో పాటు నాగిరెడ్డి పేట్ లింగంపేట ఎస్సై లు పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

# ధరిత్రి ముద్దుబిడ్డ"వనజీవి"పద్మశ్రీ రామయ్య..





**వనజీవి రామయ్య మృతి దేశానికే తీరనిలోటు..**

**రామయ్య మృతిపట్ల మంత్రి తుమ్మల సంతాపం..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య మొక్కలే ప్రాణంగా జీవించిన మహోన్నత శిఖరం వన సంరక్షణ ధ్యేయంగా రామయ్య కృషికోటి మొక్కల ప్రదాత దరిపల్లి రామయ్య రామయ్యతో తుమ్మల ఎనలేని అనుబంధం

వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి దేశానికీ తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. వనజీవి రామయ్య మృతి పట్ల మంత్రి తుమ్మల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని మంత్రి తుమ్మల అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ మంత్రి తుమ్మల కొనియాడారు. వన జీవి రామయ్య మృతి దేశానికి, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన రామయ్య కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**వ ర్యావర ణహిత వేం పద్మశ్రీ రామయ్య లక్ష్యం...**

పర్యావరణ హితం కోసం రామయ్య అనుక్షణం పరితపించాడని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ప్రతిక్షణం సమాజం కోసం పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేశాడని, కోటి మొక్కలు నాటి ఇంటి పేరునే వనజీవి గా మార్చుకున్న ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య అని మంత్రి తుమ్మల కొనియాడారు. రామయ్య తో 1994 నుంచి విడదీయరాని బంధం ఏర్పడిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మరణించేవరకు ధరిత్రి కోసమే...**

ప్రకృతి ప్రేమికుడిగా మొక్కల పెంపకం సంరక్షణగా జీవి రామయ్యకు పెట్టింది పేరు అన్నారు. భావితరాలకు స్ఫూర్తి నింపే విధంగా వన జీవరామయ్య చివరి నిమిషం వరకు పనిచేశారని గుర్తు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో సైతం మొక్కల పెంపకం సంరక్షణ పైనే ఆలోచించారని, పలుమార్లు తాను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సమయంలో సైతం మొక్కల పెంపకం సంరక్షణ పైనే మాట్లాడేవారని గుర్తు చేశారు. హైదరాబాదులో రామయ్య చికిత్స పొందుతున్న సమయంలో సైతం పరామర్శించానని రామయ్య జీవితాన్ని ప్రకృతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారని మంత్రి గుర్తు చేశారు.





**ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి తుమ్మల..**

పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రతిక్షణం రామయ్య ప్రధాన రహదారి చెట్ల కిందనే గడిపాడని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. తాను వచ్చే వెళ్లే సమయంలో ఆప్యాయంగా పలకరించి తన ఓకే ఓకే నివాసానికి వెల్లిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. రామయ్య జీవితం దేశానికి అంకితం చేశాడని రామయ్య లాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. రామయ్య నేటి సమాజానికి ఆదర్శమని తుమ్మల కొనియాడారు.

# అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ ఈ శ్రీనివాసచారి....







మొదటిరోజు అన్నదానానికి అధికంగా భక్తులు హాజరు...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల సందర్భంగా జాతర కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం.నేడు ఖమ్మం జిల్లా విద్యుత్ సూపరింటెంట్ ఇంజనీర్ శ్రీనివాసచారి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతర కమిటీ మూడు రోజులపాటు ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీనివాసచారిని పూలమాలలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు,బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తుమ్మలపల్లి రమేష్,దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు,గోన వేలాద్రి, దుగ్గినేని సత్యనారాయణ, దిరిశాల వెంకటయ్య, ఏఈలు, రాయల ప్రసాద్,లైన్ మెన్ లు, విద్యుత్ సబార్డినేట్స్, సంబంధిత ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మూడవ రోజుకు చేరిన అంకమ్మ జాతర...

**కుంకుమ పూజ,పూల కప్పెర భారీ ఊరేగింపుతో నేటి కార్యక్రమం ...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12/ తల్లాడ (అక్షరంన్యూస్ )

అమ్మవారికి కుంకుమ పూజ,భక్తులకు అన్నదానం,పూల కప్పెర ఊరేగింపు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మూడవరోజు అంకమ్మ జాతర జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు తెలియజేశారు..మండల పరిసర ప్రాంత మహిళలు ఉదయమే దేవాలయానికి చేరుకొని అమ్మవార్లకు కుంకుమ పూలు సమర్పించి,ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారని, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారని,సాయంత్రం పూల కప్పెర అనే భారీ ఊరేగింపు కార్యక్రమంతో మూడవరోజు జాతర జరగనుందని, అదేవిధంగా అమ్మవారికి గండ దీపంతో పూజలు జరుగు తాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు..ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు,దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి తదితరులు కార్యక్రమంలో ఉన్నారు..



## హనుమాన్ ఆశీస్సులు ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**జయంతి వేడుకల్లో పాల్గొన్న రామకృష్ణారెడ్డి**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 12/అక్షరం న్యూస్ :

హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీలోని పలు వీరాంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ శైలజ, వందన, శ్వేత రవికాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి, కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, విజయ రెడ్డి, గంగాధర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా చేపడుతాం

**అందరూ పాల్గొనాలి**

**అధ్యక్షులు ఏ.సూర్యం, మాజీ అధ్యక్షులు పలుగు చెరువు మహేష్ లు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 12/అక్షరం న్యూస్ :

జై భీమ్ జైరామ్ జయంతి ఉత్సవాల కమిటీ 2025 ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోనున్నట్లు అధ్యక్షులు ఏ.సూర్యం, మాజీ అధ్యక్షులు పలుగు చెరువు మహేష్ లు తెలిపారు. ఈ మేరకు శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి రూ.3 లక్షలు వచ్చాయన్నారు. ఈ వేడుకలకు ఎంపీ కొండా విశ్వశ్వర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, మంద కృష్ణ మాదిగ, మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొంటారని వివరించారు. అధికారులకు బాబు జగజీవన్ రామ్, అంబేడ్కర్ ఉత్సవాలకు అధికారులను ఆహ్వానించగా అధికారులు మాత్రం పాల్గొనడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ జయంతి వేడుకలో పాల్గొనాలని, ప్రభుత్వం ఏప్రిల్ 14న హాలిడే ఇస్తుందని, కానీ చాలా మంది పాల్గొనడం లేదన్నారు. 10 వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాస్, మహేష్,, రమేష్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 న మణికొండలో ఘనంగా బీఆర్ ఎస్ ఆవిర్భావ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 12/అక్షరం న్యూస్ :

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపారు. తెలంగాణలో భారత (తెలంగాణ) రాష్ట్ర సమితి పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా ఈ నెల 27 వ తేదీన పార్టీ ఆవిర్భావ రజతోత్సవ దినోత్సవంను నిర్వహించనున్నట్లు వివరించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డిల నిర్దేశం మేరకు పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ నెల 27 వ తేదీన మణికొండ మర్రిచెట్టు కూడలిలో పెద్దఎత్తున పార్టీ జెండా కార్యక్రమం జరుపుకున్నారు. అనంతరం ఉద్యమాల పురిటిగడ్డ ఓరుగల్లు గడ్డపై హనుమకొండ సమీపంలోని ఎలకతూర్తి కూడలిలో పార్టీ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలకు కలసికట్టుగా పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతీ ఒక్క గులాబీదళ సైనికుడు పెద్ద ఎత్తున కదం తొక్కితూ తరలి వెళ్లాలని నిర్ణయించారు. మరో రెండు రోజుల్లో పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకొని వివరముగా ఏర్పాట్ల గురించి చర్చ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరు గుడ్ ఈవెనింగ్ మణికొండలో భాగంగా ఫ్రెండ్స్ కాలనీ వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. వారి ఏకాభి ప్రాయంగా వెలిబుచ్చిన విషయం ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా జలమండలి లైన్ మెన్ కాస్తా తిస్ట వేసి ప్రజా సౌకర్యార్థం పనిచేయడం లేదని ఇష్టానుసారం ప్రవర్తిస్తూన్నాడని అందుకు వెంటనే అతన్ని బదిలీ చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే మణికొండ పైప్ లైన్ రోడ్డు నుండి ఫ్రెండ్స్ కాలనీ పార్కు వద్దకు ఉన్న విద్యుత్ శక్తి సరఫరా వైర్లు ఇంటి ముందు చేతులకు తగిలే విధంగా వెళుతున్నవని, ప్రమాదాలు జరుగక ముందే ప్రత్యయముగ బంచ్ కేబుల్ వేసి ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని విన్నవించుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

# అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 12/అక్షరం న్యూస్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని శ్రీ అయ్యప్ప స్వామి సేవ సమితి సభ్యులు కోరారు. తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరంను సోమవారం ( రేపు ) ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, యువత పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ అయ్యప్ప స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉండనుందన్నారు. ఉదయం 8.30 గంటల నుండి రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హనుమాన్ ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 12/అక్షరం న్యూస్ :

హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ మైలార్ దేవ్ పల్లి బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ హాజరై పలు కాలనీలలో శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాము యాదవ్, అక్యం రఘు, అరుణ్ ముదిరాజ్, క్రాంతి, ఈశ్వర్, వెంకటేష్, పొన్న యాదయ్య, ప్రవీణ్, కే కిరణ్,కే జగన్, డి అనిల్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నేరవేరుస్తాం

**స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 12 : నిండుకుండల్ల ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు ఆ కుండల్లో అన్నం లేదని అంతా అప్పులేనని, ఆర్థిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు, జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,17% మ్యాచర్ ఉన్న ధాన్యంని తీసుకవచ్చి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని సూచించారు,సన్నలకు 2330 రూపాయలతో పాటు రూ,500 లు బోనస్ అందించటం జరుగుతుంది,దొడ్డు వడ్లకు రూ,2300 లు అందిస్తామని,ప్రతి రైతు పండించిన ధాన్యం ను కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కొల్లూరి శివకుమార్, జీడికల్ ఆలయ చైర్మన్ ఎలా మూర్తి,పిఎసిఎస్ చైర్మన్ లు శ్రీశైలం,ఉపేందర్,తహసీల్దార్ రవీందర్,ఎపియం శంకరయ్య,మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి,జిల్లా యూత్ నాయకుడు సంపత్, బస్వాగాని అనిల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామంలోని విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తా..







**అన్నారుగూడెం గ్రామాన్ని సందర్శించిన.ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచార్యులు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/12 తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామాన్ని ఖమ్మం జిల్లా ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచా ర్యులు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా అన్నారుగూడెం వాసులుఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో సాయిబాబా కళ్యాణ మండపంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు వారిని అభినందనలు తెలుపుతూ శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ నేను ఈ గ్రామములో పుట్టి పెరిగి పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో చదువుకున్న వాడిని ఈ గ్రామస్తులందరితో కూడా నాకు సోదర సన్నిహిత్యము కలదని తెలిపారు. నేను మా గ్రామాన్ని దర్శించడం నాకు ఎంతో ఆనందంగా ఆహ్లాదభరితంగా ఉందన్నారు. నేను ఈ గడ్డపై పుట్టిన వాడిని నా శక్తి మేరకు గ్రామానికి ఇతోధికంగా సహాయ పడతానని నాజన్మభూమి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో కరెంటు సమస్యలు ఉన్నాయని పలు సమస్యలను విన్నవించినారు శ్రీనివాసాచారి మా గ్రామము నుండి పుట్టిన బిడ్డని మా అన్నారు. గ్రామానికి ఎంతో గర్వకారణంగా ఉందని వారు ఈ గ్రామాన్ని కి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు అభి అభినందనలు తెలియజేస్తూ మా గ్రామానికే కాకుండా జిల్లా వ్యాప్తంగా వారి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని జిల్లాకే వన్నె తెస్తారని తెలిపారు. వారు గ్రామంలో పాత మిత్రులందరని కలుస్తూ కలియతిరి అంతరం అంకమ్మ తిరుణాల సందర్భంగా అంకమ్మ గుడిలో జరిగే అన్నదాన కార్యక్రమాన్ని హాజరై అక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి రామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ వాసులు ఆపద వెంకట రామారావు దొడ్డ శ్రీనివాస్ రావు తుమ్మలపల్లి రమేష్ దుగ్గినేని సత్యనారాయణ పులి వెంకటేశ్వర్లు పొన్నం కృష్ణ దొడ్డాచిన్న శ్రీనివాసరావు ఆపతి క్రిష్ణయ్య దూదిపాల రాణా ప్రతాప్ ఆపతి పెద్ద రామారావు పాపినేని మధు గాదేకృష్ణారావు కొమ్మినేని శరభంద గుమ్మా నరేష్ పులి వెంకట నరసయ్య గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు తల్లాడ ఎలక్ట్రిసిటీ ఏ డి ఈ సతీష్ ఏఈ ప్రసాద్ కుర్నవల్లి ఏఈ దారా కృష్ణారావు తల్లాడ ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఫోర్ మెన్ రంగయ్య ఎల్ ఐ శంకర్రావు ఎస్ ఎల్ ఐ శ్రీనివాసరావు లైన్మెన్ సూర్యప్రకాష్ సబ్ ఇంజనీర్ సతీష్ శరత్ ఎలక్ట్రికల్ సిబ్బంది గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల రీజినల్ మేనేజర్ గా ఎన్నికైన దాసరి శ్రీనివాస్ కు ఘన సన్మానం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12/ తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని ఆంధ్రప్రభ దినపత్రికలో మూడు ఉమ్మడి జిల్లాల రీజినల్ మేనేజర్ గా ఎన్నికైన ఖమ్మంజిల్లా తల్లాడ సీనియర్ రిపోర్టర్ దాసరి శ్రీనివాస్ రావుకు తల్లాడ మీడియా ప్రతినిధులు శనివారం ఘన సన్మానం చేశారు. గత 20 ఏళ్లుగా ఒకే పత్రికలో నమ్మకంగా ఉంటూ సుదీర్ఘంగా సేవలందించినందుకు గాను ఆ పత్రిక యాజమాన్యం రీజినల్ మేనేజర్ గా నియమించింది. ఈ సందర్భంగా తల్లాడకు చెందిన దాసరి శ్రీనివాస్ ఎంపిక కావడం పట్ల తల్లాడ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మీడియా రంగంలో ఆయన చేసిన సేవలను పలువురు సీనియర్ జర్నలిస్టులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, ఎండి బహదూర్, ఎండి ముస్తఫా, కే సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు, ఇటికల చలపతి గౌడ్, ఇసనపల్లి శ్రీనివాస్, మోదుగు జయరాజు, పొన్నం శ్రీనివాస్, షేక్ మెహరాజ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొల్లమందల నాగబాబు, బోనాసి శ్రీనివాసరావు, అద్దంకి సురేష్ మేడి ఇస్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

**బాధ్యతను మరింత పెంచింది.. దాసరి శ్రీనివాస్..**

లిజర్నలిజంలో సుదీర్ఘ కాలం పని చేసిన తనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందని రీజినల్ మేనేజర్ దాసరి శ్రీనివాసరావు అన్నారు. గత 20 ఏళ్లుగా మీడియా రంగంతో పాటు లయన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తాను మూడు ఉమ్మడి జిల్లాలకు మేనేజర్ అయినప్పటికీ తల్లాడ పైనే అపారమైన గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. మీరు ఇచ్చిన స్ఫూర్తితో పత్రిక రంగంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా పనిచేస్తానని సందర్భంగా ఆయన అన్నారు.

# గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతమే లక్ష్యం...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 /తల్లాడ (అక్షరంన్యూస్) పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని గావ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రేజర్ల అంజనాపురం పాఠశాలలో స్వచభారత్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం తెలగవరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్మాన కార్యక్రమం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం శుభ్రం చేసి తల్లాడ లోనే రేషన్ షాప్ ను తనికి చేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్ జిల్లా కిసాన్ మార్చ ఉపాధ్యక్షుడు ఉద్దగిరి రామారావు వేము అశోక్ గొల్లమందల నరేష్ కార్యకర్తలు రమేష్ రామారావు కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో నూతనంగా నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)

పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ను శుక్రవారం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. పాల్వంచ పట్టణంలోని నెహ్రూ నగర్ వ్యాపారస్తులు గంట్యాడ బోసు బాబు ఆధ్వర్యంలో ఈ వెజ్ అండ్ నాన్ వెజ్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు రామలింగం, ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ దేవదాస్, వై వెంకటేశ్వరరావు, కనగాల నారాయణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బండి లక్ష్మణ్, ఎన్ పి నాయుడు, మల్లేష్ నాయుడు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, ఎర్రం శెట్టి మధు, పులి సత్యనారాయణ, మల్లికార్జున్, బండి నాగరాజు, అజిత్, షేక్ బాషా, దప్పు రాము, బండి అంబేద్కర్, షేక్ చాంద్ పాషా , వేణు తదితరులు పాల్గొన్నారు.







# రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న కేంద్ర సర్కార్..






- ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి ...
- దక్షణాది రాష్ట్రాలపై వివక్ష, విద్వేషాలు రెచ్చగొడుతున్న మతోన్మాద పాలకులపట్ల అప్రమత్తంగా ఉండాలి...
- దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలు, మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి..
- సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రంపై తిరగబడాలి..
- భగత్ సింగ్ వర్ధంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నినదిద్దాం..
- సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సుజాతనగర్లో భారీ ర్యాలీ..
- మానవహారం నిర్మించి కేంద్రంపై నిరసనగళం విప్పిని సిపిఐ..
- సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం /సుజాతనగర్/ ఏప్రిల్ 12 / అక్షరం న్యూస్ - : భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్భర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నారు.






## వనజీవి రామయ్య మృతి ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు...బీపీ నాయక్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 12/ వైరా (అక్షరంన్యూస్)

50 ఏళ్ళు సంవత్సరాలు పైగా ప్రతిరోజు ఎవరో ఒకరు విమర్శిస్తున్న కూడా అవేవీ పట్టించుకోకుండా కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ సంతుల్యతను పర్యావరణ పరిరక్షణకు అహర్నిశలు కృషిచేసిన యోధుడు మన వనజీవి దరిపల్లి రామయ్య కాలం చేయడం అత్యంత బాధాకరం. ఇది యావత్ ప్రకృతి ప్రపంచానికి తీరని లోటు. నేటి యుగంలో పర్యావరణాన్ని ప్రేమించడం కాపాడడం అతిపెద్ద బాధ్యత, ఈ విధంగా కొన్ని తరాల వారికి వనజీవి రామయ్య గారు ఆదర్శప్రాయులు. వీరి కృషికి గాను యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ మరియు భారత ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించింది.

ఖమ్మం బస్టాండ్ పరిధిలో ఒకరోజు ఒక యాక్సిడెంట్ అవ్వగా గాయపడ్డ ఒక పెద్దాయనను అంబులెన్స్ లో తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అప్పటివరకు ఆయన వనజీవి రామయ్య అని తెలియలేదు, యాదృచ్ఛికంగా ఆయనను మొట్టమొదటిసారిగా ఒక రోడ్డు ప్రమాదంలో కలుసుకున్నానని ఆ వెంటనే ఖమ్మం సూపరిండెడ్ ఆఫీసర్ కు తెలియజేసి మెరుగైన వైద్య చికిత్స ఇవ్వాలని కోరానని, వారి కుటుంబ సభ్యులు వచ్చే వరకు అక్కడే ఉండి ఆరోజు ఆయనతో హాస్పటల్లో గడపడం మరపురాని గుర్తులని లికాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ మనజీవి రామయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అధికార ప్రభుత్వ లాంఛనాలతో వనజీవి రామయ్య అంత్యక్రియలు జరగాలనివనజీవి రామయ్య పేరిట ఖమ్మం నగరంలో అతిపెద్ద గ్రీన్ ల్యాండ్ నేషనల్ పార్క్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

వనజీవి రామయ్య జన్మదినాన్ని తెలంగాణ గ్రీన్ డే గా ప్రకటించాలని సూచించారు.వనజీవి రామయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ప్రభుత్వ ప్రోత్సాహకరాన్ని అందించాలని కోరారు.ప్రతి ఏటా విద్యార్థులచే, యువకుల చేత కోటి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆపరేషన్ వనజీవి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చెయ్యండి...



**ఏప్రిల్ 21 తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ప్లీనరీ ని విజయవంతం చెయ్యాలని విచేయుచున్న...ఉద్యమకారుల చైతన్య యాత్రను జయప్రదం చెయ్యండి...**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, ఏప్రిల్ 21 రోజున సికింద్రాబాద్ లో సీతాఫల్మండి ఫంక్షన్ నేను తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యం లో ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త "తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర" జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా దీ/13/04/25 న మధ్యాహ్నం 1.30 గంటలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్దకు ఈ చైతన్య యాత్ర విచేయుచున్నది,

ఈ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీ లో భాగంగా 250 గజాల స్థలాన్ని , 25 వెయ్యిల పెన్షన్ సౌకర్యాన్ని మరియు ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరుతున్నాం అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కె.వి కృష్ణారావు మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు తెలుపుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న తొలిదశ ,మలిదశ ఉద్యమకారులు అందరు మరియు శ్రేయోభిలాషులు అందరు పాల్గొని విజవంతం చేయవలసిందిగా కోరుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## అంబేడ్కర్ జయంతినీ విజయవంతం చేయాలి


### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 12 అక్షరం న్యూస్**
ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 14న ఉదయం గం.10-30 లకు బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## రాజీవ్ వికాసం సర్వర్ డౌన్

## దరఖాస్తుదారులు ఇబ్బందులలోకి




**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 12 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కొత్త పథకం రాజీవ్ యువ వికాసం. కు యువత నుండి విపరీతమైన స్పందన లభిస్తుంది. అయితే ఈ ఉత్సాహానికి సాంకేతిక సమస్యలు అడ్డుపడుతున్నాయి. పథకానికి దరఖాస్తు చేసేందుకు రూపొందించిన అధికారిక వెబ్ సైట్ %స్త్రశీఎఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% గత కొన్ని రోజులుగా తరుచుగా డౌన్ అవుతుంది దాంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇక ఈ నేపథ్యంలో ఏప్రిల్ మాసంలో వచ్చే వారాంతపు సెలవులు కారణంగా మీసేవ కేంద్రాలు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు కూడా పూర్తి స్థాయిలో పనిచేయడం లేదు ఫలితంగా యువతకు ఆన్లైన్తో పాటు ఆఫ్లైన్ దరఖాస్తుల ప్రక్రియలోను ఆటంకాలు తలెత్తుతున్నాయి పలుచోట్ల మీసేవ కేంద్రాల వద్ద వెయిటింగ్ పెరిగిందని మున్సిపల్ కార్యాలయాల్లో సిబ్బంది లేనందున అప్లికేషన్ ప్రాసెస్ ఆగిపోయిందని యువత వెల్లడిస్తున్నారు ఇప్పటికే ఒకసారి గడువు పొడిగించిన ఈ పథకానికి ఏప్రిల్ 14 చివరి తేదీ కాగా దరఖాస్తుదారులు గడువును మళ్ళీ పొడగించాలని కోరుతున్నారు అయితే దీనిపై ప్రభుత్వం నుంచి ఇంకా స్పష్టమైన ప్రకటన రాలేదు ఈ పరిస్థితుల్లో హెల్ప్ లైన్ నెంబర్ 040-23120334 ద్వారా సాయం పొందవచ్చు అని అధికారులు సూచించారు

## హనుమాన్ జయంతి సందర్భంగా సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించినఎమ్మెల్యే





**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 12 (అక్షరం న్యూస్)**
చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఓదెల మండలం, రూపునారాయణపేట గ్రామంలోని శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం శివ పంచాయతన నవగ్రహ మరియు ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజున ఆలయంలో అర్చన హొమ బలిహరణ నవగ్రహ పూజ మహొత్సవ కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాటే మీది హనుమాన్ దేవాలయంలో జయంతి వేడుకలు.



**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 12(అక్షరం న్యూస్ )**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పాటే మీది హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో మహిళల హనుమాన్ పారాయణం, హనుమాన్ స్వాముల భజనలు, జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ శ్రీరామాంజనేయ శరణుల నామ స్వరంతో ఆలయం మొత్తం భక్త పరవశం అయింది. ఆలయంలో హొమం నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త భజన మండలి మహిళలు, గురుస్వాములు, కన్నె స్వాములు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిజెపి బలోపేతానికి కృషి

## - తిరుపతి యాదవ్

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 12(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రంలోని పోత్కపల్లి గ్రామంలో చలో బస్తి చలో ప్రోగ్రాం లో భాగంగా శనివారం బీజేపీ ఓదెల మండల ఇన్చార్జి కొమ్ము తిరుపతి యాదవ్ అధ్యక్షతతో ముఖ్య కార్యకర్తలు సమావేశం పోత్కపల్లి లోని శివాలయం లో ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలో ని ప్రజలకు వివరించి గ్రామ లో ఉన్న పెద్దలతో కలసి భారతీయ జనతా పార్టీని గెలిపిస్తే తెలంగాణలో అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని ప్రతి ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు ఇస్తున్నటువంటి పీఎం కిసాన్ గురించి రైతులకు వివరించారు అదేవిధంగా రేషన్ బియ్యందగ్గరనుండి ప్రతి ఒక్క సెంటర్ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు అలాగే అంగన్వాడీ లో తనిఖీ చేశారు ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూకేంద్రప్రభుత్వం ఇస్తున్నటు వంటి రేషన్ బియ్యన్ని తాము ఇస్తునట్టు కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని బియ్యం ఇచ్చేది కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనీ ప్రతి ఒక్కరూ దీన్ని గమనించాలని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో పాలన సాగిస్తుందని గ్రామాల్లో విధి దీపాలు రోడ్లు స్మశానవాటికలు, డంపింగ్ యార్డ్ లు గ్రామపంచాయతీ కి నిధులు 100 రోజుల పని కిసాన్ సమ్మాన్ నిది రైతులకు ఎరువు లపై సబ్సిడీ తెలంగాణ ఆడబిడ్డ ల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఇచ్చిన ఘనత కేవలం బీజేపీ దే అనీ ప్రతి ఇంటికి వెళ్లి వివరించి చెప్పడం జరిగిందని అన్నారు కార్యక్రమం అనంతరం శానగొండ గ్రామం లోని బీజేపీ కార్యకర్త ఇంట్లో భోజనాలు చేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దాత రాకేష్ పటేల్ ఎండి తజుద్దీన్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వి రాజ్ పుల్ల సదయ్య బీజేపీ ఓదెల మండల కార్యదర్శి తీర్తల కుమార్ బీజేపీ సినీయర్ నాయకులు పులి కొమురయ్య ఎంబడి కుమార్ ఎర్రవెల్లి అనిల్ రావు మేదుదుల రాజు నరిగే లక్మణ్ లింగాల గోపాల్ రెడ్డి %దీ%.సత్యనారాయణ తుడి రాజేందర్ సిరిసేటి వీరేషం చర్లపల్లి రాజు కరెంగుల నవీన్ పర్శ కృష్ణ జింకిరి సంపత్ కలకొండ సంపత్ రెడ్డి చేదురు రమేష్ రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది



# గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

### ..జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 12**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



లిరాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు రామగుండం నియోజకవర్గం, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కార్పోరేటర్లు కార్పొరేటర్లు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రామగుండంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఏం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కార్పొరేషన్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు యువజన నాయకులు ఎన్ఎస్ఐ నాయకులు డివిజన్ ఇంచార్జిలో , ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'లిరాజ్యాంగ పరిరక్షణ అన్నది కేవలం ఒక నినాదం కాదు, ప్రతి భారత పౌరుడి బాధ్యత. అయితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం 'విభజించి పాలించు' తత్వంతో దేశాన్ని ముక్కలు చేస్తోంది. సామాన్యుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ ధనవంతులకే మద్దతు ఇస్తోంది. మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపర్చే చర్యలకు పాల్పడుతోంది..ఈ నేపథ్యంలో ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటితంగా పోరాటం చేయాలి. సమానత్వం, స్వేచ్ఛ, బంధుత్వం విలువలను కాపాడుకుంటూ, బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి" అని ప్రతిజ్ఞ చేయించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ఈ కార్యక్రమంలో ఏం రవికుమార్ లింగస్వామి మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య ప్రకాష్ శ్రీనివాస్ కొక్కుల శంకర్ సతీష్ సుజాత , రాజమణి, గోపాలరావు బి రాజిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు, మహిళ నాయకురాలు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 12**
**పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు హనుమాన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని రామగుండం ప్రాంతంలోని పలు దేవాలయాలను సందర్శించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్న ఆయన, రామగుండం ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని హనుమంతుని ఆశీస్సులు కోరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ,"రామగుండం ప్రజలపై ఆంజనేయ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రతి ఒక్కరికీ శాంతి, ఆనందం, ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అంతటితో పాటు, ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించి, ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఇందులో స్థానిక కార్పొరేషన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అన్ని దేవాలయాలూ భక్తులతో కిటకిటలాడిన ఈ పుణ్యదినం, రామగుండం ప్రజల జీవితాల్లో శాంతిని, ఐక్యతను తీసుకొచ్చేలా ఉండాలని ప్రతిఒక్కరూ ఆకాంక్షించారు.వీరి వెంట మనాలి టాకు ర్ మహంకాళి స్వామి రాజేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనుమాన్ టెంపుల్ నిర్వాహకులు ఉన్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేత్ర ధాత తోట రాజయ్య కుటుంబానికి సత్కారం

### సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందజేత



**జ్యోతి నగర్ ఎన్టిపి సి ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఇటీవలే లింగాపూర్ గ్రామానికి చెందిన తోట రాజయ్య గారు మరణించడం జరిగింది..ఈ సందర్భంగా రాజయ్య గారి కుటుంబంమరొకరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షిస్తూ రాజయ్య నేత్రాలను సదాశయ ఫౌండేషన్ కు అందించారు.వారి మానవతా దృక్పథానికి గ్రామంలో ఫౌండేషన్ వారు వారి కుటురానికి అభినందన సభ ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి ప్రశంసా పత్రన్ని అందజేశారు .ఈ కార్యక్రమం లో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని వారు మాట్లాడుతూ..."అవయవ దానం అనేది అత్యున్నత మానవతా సేవ అన్నారు.ఒక వ్యక్తి మరణానంతరం తన శరీరం మట్టిలో కలిసిపోకుండా ఇతరుల జీవితాలలో వెలుగుని నింపడం కోసం ప్రతీ ఒక్కరూ అవయవ దానం చేయాలన్నారు. తోట రాజయ్య గారి కుటుంబం చూపిన ఈ సాహసం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది" అని తెలిపారు.అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందరూ ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు లింగమూర్తి,లక్ష్మీ నారాయణ మరియు వారి కుటుంబ సభ్యులు తోట భాగ్య కుమారులు తోట సాగర్ - నిరోష అన్నతమ్ముళ్ళు తోట రవి,చిన్నయ్య,నల్లపు ప్రభాకర్ తోట చంద్రయ్య,తోట భ్యాగ్యమ్మ,తోట కర్ణ,తోట సతీష్,తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ గార్గేయ కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 12.**
గాయత్రి గార్గేయ కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవానికి మహబూబాబాద్ శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రం, ప్రకాష్ నగర్ లో నూతనంగా గాయత్రీ గార్గేయ కోల్డ్ స్టోరేజ్ ప్రవేట్ లిమిటెడ్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు ,ఎంపీ రఘురామ్ రెడ్డి ఇంకాఈ కార్యక్రమం లో మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీధర్ రెడ్డి ,ప్రకాష్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డా "ఉమా మురళీ నాయకులు,మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలీల్,మహబూబాబాద్ మాజీ ఫ్లోర్ లీడర్ సర్నపు సోమయ్య,నాయకులు ఎడ్ల రమేష్,జమీల్, ప్రభాకర్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కొమురమ్మ నేత్రాలు దానం

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 12**
**(అక్షరంన్యూస్)**



ఓదెల మండలం కొమరె గ్రామానికి . దెబ్బేట కొమురమ్మ(62) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా. ఆమె నేత్రాలు దానం చేస్తే మరో ఇద్దరు అందులకు చూపును ప్రసాదించవచ్చని, మృతురాలి కుటుంబానికి... జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి, డా.వేణ ౹అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు కొమరమ్మ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు. కొండ్ర వేణు చొరవ తీసుకొని, సకాలంలో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్. సహకారంతో మృతిరాలి నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేయడానికి అంగీకారం తెలిపి ముందుకు వచ్చిన మృతిరాలి కుతురు. సాతర్ల సరిత. మనుమలు..రావుల అశోక్ జంగపెల్లి లక్ష్మణ్ మనుమరాండ్లు మనీషా-శివాని నేత్రదానం చేయించేలా కుటుంబ సభ్యలను ఒప్పించిన.డా.వేణు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయకార్యదర్శి భీష్మాచారి, కె.ఎస్.వాసు. క్యాతం మల్లేశం. మేరుగు.సారంగం. అల్లం.సతీష్ బైరివినోద్.నవీన్ పృధ్విరాజ్ తదితరులు అభినందించారు. దుఃఖంలో కూడా తల్లినేత్రాలను దానం చేసి గ్రామంలో ఆదర్శంగా నిలిచారని కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# బానోతు రాములు మృతికి ఘన నివాళి అర్పించిన.. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బానోతు రాములు అనారోగ్యంతో శనివారం తెల్లారిజామున మరణించడం జరిగింది. వారి భౌతిక కాయానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పూలమాలదేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామని భరోసా కల్పించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన సతీమణితో కూడి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి కోటికి పైగా మొక్కలు నాటించి ఎందరికో మార్గదర్శకులు అయ్యారు. వారు మన ప్రాంత వాసి అయినప్పటికీ. వారి పేరు ఖండాంతరాలలో వ్యాపించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఎవరైనా కాలాగర్భంలో కలిసిపోవడమే కానీ నిరంతరం ప్రకృతినే ప్రేమిస్తూ, తద్వారా మానవ మనుగడ ను కాపాడుతూ చివరకు ఆ ప్రకృతిలోనే కలిసిపోయిన మహానుభావుడు వన జీవి రామయ్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, సోమన్న పోయిన మల్లికార్జున్, నాగండ్ల జగ్గయ్య, అంబడిపూడి చిన్న వెంకటేశ్వర్లు ధనియాకుల రామన్న, బొగ్గారపు రామచంద్రయ్య, సేలం పుల్లయ్య బానోత్ భీముడు బానోత్ చందు,బానోత్ గోరియా బానోతు నాగులు భానోత్ బాసు,బానోతు రాము దేరంగుల తిరుపయ్య రాయల నాగ శంకర్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు..

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : కోటి మొక్కల ప్రదాత.... పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పద్మశ్రీ రామయ్య మృతిపట్ల ఎంపీ వద్దిరాజు సంతాపం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

ఇంటిపేరునే వనజీవి గా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని వద్దిరాజు రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ ఆయన సంతాప ప్రకటనలో కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పద్మశ్రీ రామయ్యను భావి తరాలు చిరకాలం గుర్తు పెట్టుకునేలా తెలంగాణ ప్రభుత్వం ఆయన స్మారకాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

# ఎన్టిపిసి ఏరియాలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం నుంచి ఎన్టీపీసీ ఎఫ్సిఐ. తదితర ప్రాంతాలలోని హనుమాన్ దేవాలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తుల కోలహాల మధ్య జయంతి ఉత్సవాలు అన్నదాన కార్యక్రమాలు జోరుగా కొనసాగాయి. ఎన్టీపీసీ టెంపరరీ టౌన్షిప్ లో ఉదయం 5.45 గంటలకు హనుమాన్ విజయోత్సవి పురస్కరించుకొని, శ్రీ భక్తంజనేయ స్వామి వారికీ పంచామృతాభిషేకం జరిగింది, తదుపరి 10.30 గంటలకు 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం జరిగింది 12.45 గంటలకు అన్నప్రసాదం జరిగింది, ఈ కార్యక్రమానికి, ప్రధాన అర్చకులు, గోపీనాథాచార్యులు, పవన్ కుమారాచార్యులు అనిరుధాచార్యులు పూజలు నిర్వహించార్కు ఆలయ కమిటీ సభ్యులు, రామచంద్ర గౌడ్, అమరేశ్వర్రావు, కిషనరావు, కె ఎస్ ఎన్ రావు, సురేందర్, రంగారావు, ఎస్. కిషన్ రావు, లక్ష్మి మనోహర్ రావు, శ్రీమతి, భారతి, ఉష, రమ పాల్గొన్నారు.

# ఘనం గా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం ..

**కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోసం రైతు ఉద్యమం ..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/12 వైరా (అక్షరంన్యూస్)**

కొణిజర్ల:- వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని జాతీయ స్థాయిలో రైతు ఉద్యమం లో భాగస్వాములు కావాలని రైతులకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. శనివారం కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం లో అఖిల భారత కిసాన్ సభ 89 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఉత్పతాక ఖర్చు పెరిగి గిట్టుబాటు ధర లేక రైతులు వ్యవసాయం వదిలి ప్రత్యామ్నాయం ఎత్తుకునే పరిస్థితి దేశంలో నెలకొంది అని అన్నారు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు, పెండింగ్ రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వడ్లమూడి నాగేశ్వరరావు, తీగల వెంకట్, మిద్దె రామారావు,బేగ్ రోషన్, వడ్లమూడి మధు, నల్లమోతు నాగేశ్వరరావు, రాచ్చబంట్టి రామయ్య కంకణాల బిక్షం, సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంబూరు మధుకు ఘన నివాళులు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 12 /వైరా (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు నంబూరి మధుసూదన రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయనిజంలో ఎన్నో సేవలు అందించి చిరకాలం సేవలందించిన నంబూరు మధు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు ఆయన స్ఫూర్తితో లయన్స్ నాయకులు అనేక సేవలు అందించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు సీత డాక్టర్ పెరుమల కృష్ణమూర్తి లయన్స్ సభ్యులు సూతకాని జైపాల్ చింత నిప్పు వెంకటయ్య మాదినేని దుర్గాప్రసాద్ రంగా సత్యనారాయణ ఏపూరి రాజారావు కన్యదారి హనుమాయమ్మ కుతుంబాక ఇంద్రాణి గజ్జల కృష్ణమూర్తి బండారుపల్లి భాస్కరరావు నంబూరు నారాయణరావు పులి కృష్ణర్జునరావు కట్టా కృష్ణార్జున రావు బండారుపల్లి రవి ఏడు నూతల బుచ్చి రామారావు షేక్ లాల్ అహ్మద్ పోలా శ్రీనివాసరావు చెరుకూరు శ్రీనివాసరావు గద్వాల రవి మిట్టపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

2 %ఙూఖుఎష్టఎవత్ం

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం..

**వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు ..**

**మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను**

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

ఖమ్మంరూరల్:తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీమంతోన్నయనం



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/12 తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని అంగన వాడి సెంటర్ 3 నందు అంగన్వాడి టీచర్ కట్టా నిర్మల ఆధ్వర్యంలో గర్భిణీలకు ఘనంగా సీమంతోన్నయనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముద్దునూరు సెక్టార్ సూపర్వైజర్ రత్న కుమారి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీని దుష్టశక్తుల బారి నుండి గర్భిణిస్త్రీని రక్షించుకొని, గర్భ రక్షణ కోసం చేసే వేడుక సీమంతోన్నయానమని ఆమె తెలిపారు. గర్భిణీ స్త్రీలు పాలు గుడ్లు ఆకుకూరలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకొని పండంటి బిడ్డకు జన్మనివ్వాలని,జన్మించిన శిశువుకి గంటలోపు తల్లి ముర్రుపాలు అందించాలని, ఆరు నెలల వరకు తల్లిపాలన నిత్యం అందిస్తూ తర్వాత కాలంలో అనుబంధ పదార్థాలను అందించాలన్నారు. తల్లిపాలే శిశువుకి ఉత్తమని,తల్లిపాలతోనే పిల్లలు బలంగా ఎదుగుతారని ఆమె సూచించారు. అనంతరం ఈ వేడుకను ఓ పండుగలా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలతో పాటు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలకు పోగొట్టుకున్న ఫోను రికవరీ చేసి అందజేసిన.. వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/12 వైరా (అక్షరంన్యూస్)**

గత కొన్ని రోజుల క్రితం వైరా మండలం విప్పల మడక గ్రామానికి చెందిన రుద్రాక్షల లక్ష్మీ అనే దివ్యాంగురాలు మధిర నుండి వైరా వస్తుండగా బస్సులో ఫోను పోగొట్టుకోవడంతో వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ఫోను రికవరీ చేసి తిరిగి దివ్యాంగురాలకుఅందించడం జరుగుతుందని పోగొట్టుకున్న ఫోన్ దొరకడంతో బాధితురాలు ఆనందం వ్యక్తం చేసి వైరా ఎస్సైకి మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ ఆహార భద్రత పథకంలో పరిశీలన, వరి విత్తనం యొక్క క్షేత్ర ప్రదర్శన..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 12 వైరా (అక్షరంన్యూస్)**

వైరా మండలం అష్ట గుర్తి గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా అందజేసిన కే ఎస్ ఎం 1638 వరి విత్తనం యొక్క క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కే ఎస్ ఎం 1638 వరి సాగు చేసిన రైతులు మెలకువలు, వారి అనుభవాలను తెలిపారు. కే ఎస్ ఎం 1638 అనే సన్న రకం విత్తనం అని, స్వల్ప కాలిక రకం 120 రోజులలో కోతకు వస్తుందని, అగ్గి తెగులు , ఉల్లికోడును సమర్థవంతంగా తట్టుకోవడమే కాక దోమపోటును కొంతం మేరకు తట్టుకుంటుంది. ఈ రకానికి పురుగు గాని తెగులు సోకలేదని పంట మంచి ఎత్తుతో పాటు అధిక దుబ్బలు ఏర్పడి కంకులు విరివిగా ఏర్పడ్డాయని రైతులు తెలియజేశారు. ఎకరాకు 30 నుంచి 35 బస్తాల దిగుబడి రావచ్చని తెలిపారు.వెంపటి నాగేశ్వరరావు అష్టగుర్తి.. నేను 15 ఎకరాలలో కే ఎం ఎస్ 1638 రకం సాగు చేశానని, ఈ విత్తనాన్ని డిసెంబర్ 15 లోగా పొలంలో చల్లడం జరిగింది,ఈ పంటకు ఎటువంటి తెగులు, పురుగు కానీ ఆశించలేదని, పైరుకు 50 రోజుల్లో దశలో డి ఎస్ ఎస్ ని తలినట్లు రైతు తెలిపాడు, ఎకరాకు 30 నుంచి 35 బస్తాల దిగుబడి వస్తుందని ఆశిస్తున్నాము అన్నాడు.నారపనేని గోపాల్ రావు రైతు ముసలిమడుగు...నేను 5 ఎకరాలలో కే ఎం ఎస్ 1638 రకం వరి సాగు చేశాను. ఈ రకం మంచి ఎదుగుదల వచ్చిందని, ఇటువంటి చీడపీడలు దోమపోటు తెగులు సోకలేదని, మంచి దిగుబడి రావచ్చని అనుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య ఏడిఏ టెక్నికల్ వాసవిరాణి ఏడిఏ వైరా తుమ్మలపల్లి కరుణ శ్రీ, ఏవో టెక్నికల్ ప్రత్యూష , పవన్, మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్, రైతులు వెంపటి నాగేశ్వరరావు శ్రీరామనేని వెంకటేశ్వరరావు ఇటుకల మురళి కొనిదెన కోటేశ్వరరావు ఏఈవోలు పొరపాటి వాసంతి సైదులు వెంకట వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2032 నాటికి ఎన్టిపిసి లిమిటెడ్ 30 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యానికి ప్రణాళికలు...

## మరో 4 వేల మెగావాట్లు అదనపు ఉత్పత్తికి నిర్ణయం



**జ్యోతి నగర్ ఎన్ టి పి స ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టిపిసి లిమిటెడ్ సాంప్రదాయ ఇంద్ర వనరులతో విద్యుత్ ఉత్పత్తి పెంచి థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి తగ్గించాలని భావించినప్పటికీ ప్రస్తుతం పరిస్థితి అందుకు అనుకూలంగాలేదు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ దృష్ట్యా ఎన్టిపిసి తన లక్ష్యాన్ని 2031 32 నాటికి 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని జోడించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఎన్టిపిసి మరో నాలుగు వేలు అదనంగా సామర్థ్యాన్ని జోడించాలని భావిస్తోంది. క్రమక్రమంగా థర్మల్ విద్యుత్ పత్తి తగ్గిస్తూ చివరికి 40% పిఎల్ఎఫ్ తో నడిపించాలని భావించిన ఎన్టిపిసికి పరిస్థితులు అనుకూలంగా లేవు. భారతదేశ అవసరాల దృష్ట్యా థర్మల్ విద్యుత్ పైనే ఎక్కువగా ఆధారపడాల్సిన అవసరం ఏర్పడుతుంది. 31-32 నాటికి 30 వేల మెగావాట్ల థర్మల్ సామర్థ్యాన్ని జోడించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఎన్టీపీసీ స్థాపిక సామర్థ్యం 80 వేల మెగావాట్ల కు చేరుకున్నది. ఇందులో 62, 854 మెగా వాట్ల థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది. పెరుగుతున్న ఇంధన డిమాండ్, పునరుత్పాదక మరియు అణు సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, 2031-32 నాటికి 30 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తును జోడించాలని ఎన్టిపిసి యోచిస్తోంది. కంపెనీ ప్రపంచ వెంచర్లపై దృష్టి సారించింది మరియు నిల్వ మరియు క్లీన్ టెక్నాలజీలో ప్రధాన పెట్టుబడులతో 2027 నాటికి 19 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్టిపిసి ఉష్ణ శక్తి, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్, పరిశ్రమ, రెన్యువల్ ఎనర్జీ పునరుత్పాదక శక్తినేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్దేశంలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగానే ఉండటంతో, ప్రభుత్వ యాజమాన్యంలోని ఇంటిగ్రేటెడ్ పవర్ యుటిలిటీ కంపెనీ అయిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ( ఎన్టిపిసి ), 2031-32 నాటికి బొగ్గు ధారిత సామర్థ్యాన్ని 30 గిగావాట్ల (జిడబ్ల్యు) జోడించాలని ప్రణాళికలు రూపొందించిందని, ఇది దాని మునుపటి లక్ష్యం 26 గిగావాట్ల కంటే ఎక్కువ. 2026 ఆర్థిక సంవత్సరానికి, కంపెనీ 3 వేల మెగావాట్ల బొగ్గు ఆధారిత సామర్థ్యాన్ని మరియు 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించాలని భావిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి, ఎన్టిపిసి ఇప్పటికే వరుసగా 660 మెగావాట్ల థర్మల్ సామర్థ్యాన్ని మరియు 3.3 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించింది. ఫిబ్రవరిలో పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధి 6 నెలల కనిష్ట స్థాయి 2.9%కి పడిపోయింది. ఈ వేసవి కాలంలో దేశంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 270 వేల మెగావాట్ల కంటే ఎక్కువగా పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.

एनटीपीसी NTPC

పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా, 2032 నాటికి బొగ్గు ఆధారిత సామర్థ్యాన్ని అదనంగా 80 వేల మెగావాట్ల పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది, అదే సమయంలో బలమైన పునరుత్పాదక ఇంధన మిశ్రమాన్ని నిర్మిస్తోంది. దీంతో బొగ్గు రంగానికి మరోసారి ఆశలు పెరుగుతున్నాయి.

# గండిమాసానిపేట్‌లో రసవత్తరంగా కుస్తీ పోటీలు

**- పోటీల్లో స్థానికులతో పాటు మహారాష్ట్ర ఢిల్లీ పహిల్వాన్ లు**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళ పహిల్వాన్**

**-కుస్తీ పోటీలను వీక్షించేందుకు భారీగా తర లివచ్చిన మహిళలు**

**-విజేతలకు నగదు, 10 తులాల వెండి కడి యం బహుకరణ**





**కామారెడ్డి/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 12/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 5వవార్డ్ గండిమాసానిపేటలో శనివారంహ నుమాన్ జయంతి సందర్భంగా మందిరం లో ఉదయం నుండి పూజలు నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు అనంతరం కుస్తీ పో టీలు నిర్వహించారుఈపోటీలలోకొబ్బరికా య కుస్తీ నుండి మొదలుకొని చివరగా పది తులాల వెండి కడియం కుస్తీ వరకు నిర్వ హించారు ఈ పోటీలలో చుట్టుపక్కల ప్రాం తాల మల్లయోధులతోపాటుమహారాష్ట్ర ఢి ల్లీ ప్రాంతాలకు చెందిన వారు అందులో మ హిళా కూడా కుస్తీ పోటీలలో పాల్గొన్నారు కుస్తీ పోటీలకు మహిళ పైల్వాన్ రావడం తో స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామా లకు చెందిన మహిళలుకూడా పెద్ద సంఖ్య లో హాజరయ్యారు కుస్తీలలో గెలుపొందిన వారికి నగదుతోపాటు చివరి కుస్తీ పోటీల లో గెలుపొందిన వారికి పది తులాల వెండి కడియంఅందజేశారుఈకార్యక్రమంలో శ్రవ ణ్ కుమార్ (రాజు) అబ్దుల్ వహాబ్ సాయ గౌడ్ విట్టల్ గౌడ్ చంద్ర గౌడ్ జగన్ గౌడ్ పర మేశం దుర్గయ్య గజ్వేల్లి సుభాష్ తదితరు లు వివిధ సంఘాల నాయకులు గ్రామస్తు లు యువకులు మహిళలు చిన్నారులు పా ల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## రక్తదానానికి యువకులు ఉపాధ్యాయులు ముందుకు రావాలి

**కామారెడ్డిజిల్లా రక్తదాతల సమూహ అధ్య క్షుడు: జమీల్ అహ్మద్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 12/అక్షరం న్యూస్:**

తాడ్వాయి మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమి యావ్యాధి తో బాధ పడుతున్న చిన్నారుల కోసం తా డ్వాయి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా రక్తదాన శిబిరా న్నినిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా రక్త దాతల సమూహఅధ్యక్షుడు జమీల్ అహ్మ ద్ తెలిపారు ఈ రక్తదాన శిబిరానికి యువ కులు అంబేద్కర్ యువజన సంఘాలు క ళాశాల విద్యార్థులు మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానంచేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు వేసవి కాలం కావడం వలన తల సేమియా చిన్నా రులకు కావలసిన రక్తము దొరకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని అంబేద్కర్ జయంతిరోజున ఇలాం టి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడా నికి ముందుకు వచ్చినఅంబేద్కర్ యువజ న సంఘాలను తాడ్వాయిమండల బాధ్యు లకుకృతజ్ఞతలుతెలిపారుఅంబేద్కర్ మ హానీయుని పుట్టినరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన తా డ్వాయి మండలంలోని అన్ని అంబేద్కర్ యువజన సంఘాలకు ఆయన అభినంద నలు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

**అంబేద్కర్ జయంతిని సమాజ చైతన్యానికి మార్గదర్శకంగా మార్చండి జేబీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 12 / అక్షరం న్యూస్ -**

ఈ నెల 14న జరగనున్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుకగా కాకుండా,సామాజిక న్యాయం,సమానత్వం,మానవీయ విలువల పోరాటానికి గుర్తుగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని. ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపింది. సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వం ఆయన కల %-% అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని. ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు కొత్తగూడెం పట్టణంలోని డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ప్రారంభమవుతాయని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు, ఎమ్మెల్యేలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్.వి.పాటిల్,జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు ఐపీఎస్ హాజరుకానున్నారని తెలిపారు. ఈవేడుకలకు న్యాయవాది మారపాక రమేష్ కుమార్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు,జేబీపీ,వివిధ పార్టీల నాయకులు, సామాజిక ఉద్యమకారులు,మహిళా నాయకురాళ్లు,విద్యార్థి సంఘాలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డా.అంబేద్కర్ గారి జీవితం ఓ మహాగాథ. అనేక అవమానాలను ఎదుర్కొంటూ,వాటిని జ్ఞానంగా మలచుకుని,కోట్ల మంది నిరుపేదలకు ఆశాకిరణంగా మారిన యోధుడు. ఆయన జయంతి మనం ఒక్కరోజు గౌరవించాల్సిన వేడుక మాత్రమే కాదు %-% అది మన జీవిత విధానమై మారాలని పిలుపుచ్చారు. అందరూ కలసికట్టుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవంతం చేయాలని,అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సాయి, నున్న శివ చౌదరి,వినయ్,బాబీ,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి రెండు రోజుల పర్యటన..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 12 (అక్షరంన్యూస్)**

బీజేపీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం జిల్లాలో రెండు రోజుల పర్యటన కోసం ఏప్రిల్ 13, 14 తేదీల్లో విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలతో పాటు పలు సామాజిక, సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా దళిత, బీసీ కుటుంబాలతో సమావేశమై, పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరచడంతో పాటు స్వచ్ఛ భారత్, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను ప్రోత్సహించనున్నారు. ఏప్రిల్ 13 న కార్యక్రమాలు. ఉదయం 8:00 గంటలు - ఖమ్మం. పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభిస్తారు. పరిసరాల స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించనున్నారు. ఉదయం 11:30 గంటలు - సత్తుపల్లి నియోజకవర్గం, పేరువంచ దళిత బస్తీ. 'గావ్ చలో - బస్తి చలో' కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండలంలోని పేరువంచ దళిత బస్తీలో సహభోజన కార్యక్రమం నిర్వహించబడుతుంది. సామాజిక సామరస్యాన్ని పెంపొందించే ఈ కార్యక్రమంలో స్థానిక దళిత కుటుంబాలతో కలిసి ఆయన భోజనం చేస్తారు. సాయంత్రం 6:00 గంటలు - ఖమ్మం జిల్లా పరిషత్ సెంటర్. అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలంకరణ కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది. ఈ సందర్భంగా సామాజిక న్యాయం, సమానత్వ స్ఫూర్తిని ప్రజల్లో చైతన్యం చేసే వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. రాత్రి వసతి... ఖమ్మం ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్‌లో సుధాకర్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. ఏప్రిల్ 14 న (సోమవారం) కార్యక్రమాలు. ఉదయం 8:00 గంటలు - ఖమ్మం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మంలోని ఆయన విగ్రహానికి పొంగులేటి సుధాకర్ రెడ్డి పూలమాలలతో నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సామాజిక సంస్కరణలపై ఆయన చేసిన కృషిని కొనియాడతారు. ఉదయం 11:00 గంటలు - భద్రాద్రి కొత్తగూడెం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకల్లో సుధాకర్ రెడ్డి పాల్గొంటారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన అంబేద్కర్ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళతారు. సాయంత్రం 4:00 గంటలు - పాలేరు నియోజకవర్గం, కాకరవాయి గ్రామం... పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని కాకరవాయి గ్రామంలో బైక్ ర్యాలీ ఏర్పాటు చేయబడుతుంది. ఈ సందర్భంగా దళిత, బీసీ కుటుంబాల నుండి కొత్త సభ్యులు బీజేపీలో చేరనున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ాయంత్రం - ఖమ్మం నియోజకవర్గం, చిమ్మపూడి గ్రామం.. చిమ్మపూడి గ్రామంలో నిరుపేద మహిళా కుటుంబాలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా దళిత కుటుంబాలకు అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం దళిత కుటుంబాల సమ్మేళనం, సన్మాన కార్యక్రమం ఘనంగా జరుగనుంది. రాత్రి వసతి...: ఖమ్మం ఎన్ఎస్‌పి గెస్ట్ హౌస్‌లో సుధాకర్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. ర్యటన ఉద్దేశం... ఈ రెండు రోజుల పర్యటన ద్వారా పొంగులేటి సుధాకర్ రెడ్డి డాక్టర్ అంబేద్కర్ ఆశయాలైన సామాజిక న్యాయం, సమానత్వం, స్వావలంబనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీజేపీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. దళిత, బీసీ కుటుంబాలతో సమావేశమై వారి సమస్యలను అర్థం చేసుకుని, పార్టీ ద్వారా సాధ్యమైన సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేయనున్నారు. ఈ పర్యటన స్థానిక బీజేపీ కార్యకర్తలకు ఉత్సాహాన్ని, ప్రజలకు అంబేద్కర్ స్ఫూర్తిని అందించే అద్భుత కార్యక్రమంగా నిలవనుంది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమతా ర్యాలీని విజయవంతం చేద్దాం

**భూషిపాక సంతోష్ మహారాజ్**

**ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు.**

**ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతను చాటుదాం రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈ రోజు రామగుండం నియోజకవర్గం ఏప్రిల్ 14వ తారీకు నా ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా , దళిత యువజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ సమతా ర్యాలీలో భాగంగా రామగుండం హౌసింగ్ బోర్డ్, జీరో పాయింట్, రైల్వే స్టేషన్, అంబేద్కర్ కాలనీలలో 1,20,21,22 నాలుగు డివిజన్లలో దళిత సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సమతా ర్యాలీ యొక్క పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం దళిత బడుగు బలహీన వర్గాలు సంపూర్ణంగా మద్దతు తెలియడం జరిగింది ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పరీక్షిస్తూ అంబేద్కర్ సమతా ర్యాలీకి రామగుండం నియోజకవర్గం నుండి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం, మన రామగుండం ప్రజలంతా ముక్తకంఠంతో ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత చాలడం కోసము అంబేద్కర్ సమత ర్యాలీలో పాల్గొని కార్యక్రమానికి ఘనంగా విజయవంతం ఎస్సీ చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని, హక్కులను, ప్రసాదించినటువంటి మహానుభావుడు,దళితుల అభ్యున్నతి, ఐక్యత చాటడం కోసం అంబేద్కర్ సమతా ర్యాలీలో రామగుండం పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జూల రాజేష్, అంబేద్కర్ సంఘ నాయకులు, ఆర్ముళ్ల సదానందం, కాలువల మహేందర్, సదానందం, బింగి రవి, రాములు, అంజయ్య, శంకర్, పాల్గొన్నారు..

## నంబురి మధు చిత్ర పటంకీ నివాళులర్పించిన జర్నలిస్టులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/12 వైరా (అక్షరంన్యూస్)**

వైరా లో నంబురి మధు ప్రధమ వర్ధంతిని వైరాలో ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైరా జర్నలిస్టులు నంబురి మధు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఏపూరి రాజారావు ,సూతకాని ప్రేమ్ ఛంద్ , పులి కృష్ణార్జునరావు , గద్వాల్ రవీందర్,అక్కిశెట్టి రవితేజ, మహేష్ తదితరులు ఉన్నారు

## సిపిఐ అధ్వర్యంలో వక్స్ బోర్డు బిల్లు రద్దు చేయలి అని నిరసన..




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ 12 వైరా (అక్షరంన్యూస్)**

వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లు కు వ్యతిరేకంగా రద్దు చేయాలని సిపిఐ అద్వర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమాంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రబాబు, మండల కార్యదర్శి యమాల గోపాలరావు తో కలిసి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం తుట్ల పొడుస్తూ భారతదేశ లౌకిక వాదాన్ని దెబ్బతీస్తుందని ,వక్స్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ వెంటనే విరమిచ్చుకోవాలని ,ఈ చట్టం వల్ల ఎంతోమంది పేద ముస్లింలకు అన్యాయం జరుగుతుంది అన్నారు ,నరేంద్ర మోడీ ప్రభుత్వం కులమత రాజకీయాలను చేస్తుందని అన్నారు ,ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం వక్స్ బోర్డ్ బిల్లును రద్దు చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు ,మోటా కొండ, రామకృష్ణ ,ఎస్కే షరీఫ్ ,మధు ఆళ్ల రాంబాబు, బండారుపల్లి ముత్తయ్య ,ముస్లిం సోదరులు ఎస్ కే సొంద్ , ఉద్దండు, కౌసర్ ,షరీఫ్, అఫ్జల్, రైహిన్ ఫిరోజ్ రహీం అక్రమ్ , తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాల్లో 129 వ ర్యాంకు సాధించిన లక్ష్మీ సాహితీని ఘనంగా సన్మానించిన..వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 12/ వైరా (అక్షరంన్యూస్)**

గ్రూప్ 1 ఫలితాల్లో 129 వ ర్యాంకు సాధించిన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగెపు వెంకటేశ్వరరావు కవిత దంపతుల కుమార్తె లక్ష్మీ సాహితీని వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు డాక్టర్ మోహన్ రావు, మిట్టపల్లి రమేష్ , వెంకటనారాయణ, దరిపెల్లి శ్రీనివాసరావు, ఘనంగా సన్మానించారు.



# ప్రపంచ టాప్ 100లో హైదరాబాద్ విమానాశ్రయం

ని

భారత విమానయాన రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. పచ్చగా కళకళలాడుతూ, పరిశుభ్రంగా కనిపించడంలో దేశంలోని విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పోటీ పడుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 100 విమానాశ్రయాల జాబితాలో మన దేశంలోని నాలుగు విమానాశ్రయాలకు స్థానం దక్కింది. అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ రేటింగ్ సంస్థ స్కైట్రాక్స్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 56వ స్థానంలో నిలిచింది. పరిశుభ్రత, స్నేహపూర్వకంగా వ్యవహరించే సిబ్బంది, ప్రయాణికుల అనుభూతిపరంగా ఈ ర్యాంకు దక్కించుకుంది. దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయంగా పేరొందిన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునిక టెర్మినల్స్, కళాకృతుల ప్రదర్శన, సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, మంచి కనెక్టివిటీతో 32వ స్థానంలో నిలిచింది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం 48, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం 73 స్థానాల్లో నిలిచాయి. టాప్ 100లో స్థానం సంపాదించడమే కాదు...గత ఏడాదితో పోల్చితే మన విమానాశ్రయాలు ర్యాంకింగ్‌ను కూడా గణనీయంగా పెంచుకున్నాయి.

ఢిల్లీ విమానాశ్రయం గత ఏడాది 36వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 32వ స్థానానికి ఎగబాకింది. అలాగే హైదరాబాద్ విమానాశ్రయం ర్యాంకింగ్ గత ఏడాదితో పోల్చితే 59వ స్థానం నుంచి 56వ స్థానానికి ఎదిగింది. అయితే ప్రపంచ టాప్ 20 విమానాశ్రయాల్లో మాత్రం మన దేశానికి చెందిన ఏ విమానాశ్రయానికి స్థానం దక్కలేదు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన విమానాశ్రయంగా సింగపూర్‌కి చెందిన చాంగి ఎయిర్‌పోర్ట్ నిలిచింది. విలాసవంతంగా కనిపిస్తూ సౌకర్యం, వినోదంలో కూడా తిరుగులేనిదిగా పేరొందిన ఈ విమానాశ్రయానికి ఈ స్థానం దక్కడం ఇది 13వ సారి.

# శుక్రవారం భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్‌మార్కెట్లు వారాంతాన్ని(శుక్రవారం) భారీ లాభాలతో ముగించాయి. ఈ ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు మార్నింగ్ సెషన్ అంతా లాభాల బాటలోనే పయనించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొంతమేర తగ్గినప్పటికీ మళ్లీ పుంజుకుని భారీ లాభాలతో మార్కెట్లు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చవి చూడటం విశేషం. ఇక, బీఎస్ఈ సెన్సెక్స్1310.11 పాయింట్లు (1.77 శాతం) లాభపడి 75,157.26 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం పెరిగి 22,828.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో 47 షేర్లు లాభాల్లో ముగియటం నేటి ట్రేడింగ్ లో విశేషం. టాటా స్టీల్ 4.84 శాతం, జేఎస్డబ్ల్యూ స్టీల్ 4.81 శాతం, కోల్ ఇండియా 4.51 శాతం, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 4.43 శాతం లాభాలతో టాప్ గెయినర్లుగా ఇవాళ నిలిచాయి. ఇక, బీఎస్ఈ మిడ్ క్యాప్ 1.84 శాతం, స్మాల్ క్యాప్ 3.04 శాతం పెరిగాయి.



# బిజినెస్

## ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి పసిడి ధరలు..



ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి పుంజుకున్నాయి. ఈ క్రమంలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఈ రోజు (ఏప్రిల్ 11) బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఈరోజు (ఏప్రిల్ 11న) కూడా పుంజుకున్నాయి. పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య యుద్ధ ఉద్రిక్తతల మధ్య కొనుగోళ్లు భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో జూన్ 5న జరిగిన బంగారం ఇండెక్స్ ఈరోజు 10 గ్రాములకు రూ.92,463 వద్ద ప్రారంభమైంది. ఇది మునుపటి ముగింపు రూ.92,033 నుంచి రూ.430 పెరిగింది. చివరికి ఇది 977 లేదా 1.06 శాతం లాభంతో రూ.93,010 వద్ద ట్రేడవుతోంది. ఆ క్రమంలోనే ఇది రూ.93,736 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని చేరుకుంది.

గత ముగింపు కంటే.. అదేవిధంగా మే 5, 2025న వెండి ఫ్యూచర్స్ కూడా ఈరోజు లాభల్లో కొనసాగింది. %వీజశ%లో ఈ ఒప్పందం కిలోకు రూ.92,000 వద్ద మొదలై, ఇది గత ముగింపు రూ.91,595 నుంచి రూ.405 లాభపడింది. ఇది మునుపటి ముగింపు కంటే రూ. 703 లేదా 0.77 శాతం లాభం పొందడం విశేషం. ఈ క్రమంలో ఇది రూ. 92,000 కనిష్ట స్థాయిని, రూ. 92,588 గరిష్ట స్థాయిని తాకింది.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర..మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో %జూవీజుశ% బంగారం ధర ట్రాయ్ ఔన్సుకు దాదాపు %వి%3,2-7.2 వద్ద ట్రేడవుతోంది. బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 3,200 మార్కును దాటడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉదయం 10:45 గంటలకు స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు 3,195.83గా ఉంది.

ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలను ఇక్కడ చూద్దాం.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,550కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,600గా ఉంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.హైదరాబాద్, విజయవాడలో కూడా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.కోల్‌కతాలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,400 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 వద్ద ఉండగా, 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది

వెండి ధరలు,..దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,100గా ఉంది.ముంబైలో ఈ విలువైన లోహాన్ని కొనడానికి వినియోగదారులు ఈరోజు కిలోకు రూ. 97,100 చెల్లించాల్సి ఉంటుందికోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 98,000, చెన్నైలో ఈ విలువైన లోహం ధర కిలోకు రూ. 1,08,000 స్థాయిలో ఉంది.హైదరాబాద్, విజయవాడలో కూడా కేజీ వెండి ధర రూ. 1,08,000గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మ్యాంగో జ్యూస్

### ఈ 7 సమస్యల్లో ఏ ఒక్కటి ఉన్నా ప్రమాదమే..



మామిడి పండు చాలామందికి ఫేవరెట్ ఫ్రూట్. అందుకే ఎండల బాధ తట్టుకోలేమని తెలిసీ వేసవి ఎప్పుడెప్పుడొస్తుందా అని ఆశగా ఎదురుచూస్తారు. కానీ, ఈ 7 సమస్యలు ఉన్నవారు పొరపాటున కూడా మ్యాంగో జ్యూస్ తాగకూడదు. ఏం కాదని తాగితే జరిగేది ఇదే.

పండ్లలో రారాజు మామిడి అంటే చాలా మందికి ఇష్టం. వేసవిలో వచ్చే ఈ జ్యుసి తీపి పండు కోసం ప్రజలు ఏడాది పొడవునా ఆసక్తిగా ఎదురు చూస్తారు. మామిడి పండ్లు రుచిలో కొన్ని తియ్యగా, కొన్ని పుల్లగా ఉన్నా దీంతో జ్యూస్ చేస్తే మాత్రం అద్భుతంగా ఉంటుంది. ఈ పండ్లను విడిగా ఎక్కువగా తింటే వేడి చేస్తుందనో.. కూల్ కూల్ గా మామిడి పండ్ల రుచిని ఆస్వాదించాలనే కోరిక వల్లో మామిడి పన్నా, మామిడి షేక్ మొదలైన ఐటెమ్స్ చేసుకుంటారు. వాస్తవానికి మ్యాంగో రుచిలోనే కాదు. పోషకాల్లోనూ రారాజే. ఇందులోని పోషకాలు ఎండకాలంలో శరీరాన్ని చల్లబర్చి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. ఎంతో రుచిగా ఉండే ఈ పండును జ్యూస్ చేసుకుని వీరు తాగితే మాత్రం ఆరోగ్య ప్రయోజనాలు దక్కడానికి బదులు హాని మాత్రమే కలుగుతుంది. పొరపాటున కూడా మ్యాంగో షేక్ తాగకూడని ఆ 7 మంది ఎవరో తెలుసుకుందాం.

డయాబెటిస్..మామిడికాయ షేక్‌లోని సహజ చక్కెర (ఫ్రక్టోజ్), కు తోడుగా తియ్యదనం కోసం వాడే చక్కెర కంటెంట్ కుడా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అమాంతం పెరుగుతాయి. అందుకే డయాబెటిస్ ఉన్న రోగులు మామిడి పళ్ల రసం తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

అలెర్జీలు..కొంతమందికి మామిడి పండ్లు లేదా పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్) అలెర్జీ కావచ్చు. అటువంటి పరిస్థితిలో మామిడి జ్యూస్ తాగిన తర్వాత చర్మంపై దద్దుర్లు, దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కొంటారు.

ఊబకాయం..

మ్యాంగో షేక్‌లో చక్కెర, క్రీమ్ లేదా ఐస్ క్రీం జోడించడం వల్ల కేలరీల సంఖ్య పెరుగుతుంది. ఇది ఊబకాయం పెరగడానికి కారణమవుతుంది. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులు దీనిని పరిమిత పరిమాణంలోనే తీసుకోవాలి.

జీర్ణ సమస్యలు..మామిడి పళ్ల రసంలో ఉండే ఫైబర్, పాల కంటెంట్ కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా సున్నితమైన కడుపు ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. జీర్ణక్రియ సరిగా లేని వారు గ్యాస్, ఉబ్బరం లేదా విరేచనాలతో బాధపడవచ్చు.

కిడ్నీ రోగులు..మామిడిలో ఉండే అదనపు పొటాషియం అప్పటికే మూత్రపిండాల వ్యాధితో బాధపడున్న వారి సమస్యలను మరింత పెంచుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల రక్తంలో పొటాషియం స్థాయి చాలా ఎక్కువగా ఉంటే (హైపర్‌కలేమియా), కండరాల బలహీనత, హృదయ స్పందన రేటులో అసమానత ఏర్పడుతుంది. ఇతర తీవ్రమైన సమస్యలు రావచ్చు.

దంత సమస్యలు..మామిడి జ్యూస్‌లో చక్కెరతో పాటు ఆమ్ల స్వభావం ఎక్కువే. ఇది ఎక్కువగా తాగితే దంతాల ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది తాగాక నోటిలోని బ్యాక్టీరియా పంటి ఎనామిల్‌ను బలహీనపరిచే ఆమ్లాలను ఉత్పత్తి చేయడే కారణం. అఇక అప్పటికే కావిటీస్ లేదా సున్నితమైన దంతాలతో బాధపడుతున్న వ్యక్తులలో సర్వసాధారణం.

దగ్గు.. మామిడి జ్యూస్ తయారు చేయడానికి చల్లటి నీరు, ఐస్ ఉపయోగిస్తారు. అందువల్ల దగ్గు, జలుబు లేదా గొంతు నొప్పి సమస్యను పెరగవచ్చు. అందుకే మ్యాంగో షేక్ తాగే ముందు వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించండి.

## షుగర్ కంట్రోల్ కోసం.. రాందేవ్ బాబా చెప్పిన 5 చిట్కాలు..



ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారిని భయపెడుతున్న అతి పెద్ద సమస్య డయాబెటిస్. మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, అసహజ జీవనశైలి కారణంగా నేటి యువతలో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం పెరిగింది. తొలినాళ్లలో సాధారణ సమస్యగా కనిపించినా తగినంత శ్రద్ధ తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చు. ప్రతిరోజూ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో పెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటూనే ఉండాలి. సరైన సమయంలో నియంత్రించకపోతే మూత్రపిండాలు, గుండె, రక్తపోటు లేదా కంటి చూపు ఇలా శరీరంలోని ఎన్నో ప్రధాన అవయవాలను షుగర్ తినేస్తుంది. ఈ సమస్యను దాని మూలాల నుంచి నిర్మూలించడానికి, దీర్ఘకాలికంగా షుగర్ లెవల్స్ అదుపులో పెట్టుకునేందుకు స్వామి రామ్‌దేవ్ బాబా కొన్ని సహజ టిప్స్ చెప్పారు. ఆయన సూచించిన ఈ కింది 5 చిట్కాలు అనుసరించి ఆరోగ్యంగా ఉండండి.

1) మజ్జిగతో కలబంద

కలబందను మజ్జిగతో కలిపి తినడం ద్వారా కూడా రక్తంలో చక్కెర స్థాయిని సాధారణీకరించవచ్చు. ముందుగా కలబంద నుంచి తాజా ముక్కలను కోయండి. తర్వాత దాని గుజ్జును మజ్జిగలో కలిపి త్రాగాలి.

2) త్రిఫల పొడి

త్రిఫల పొడి అనేక సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందటానికి, పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా మంచిది. త్రిఫల పొడి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

3) యోగా

మధుమేహం నుంచి బయటపడేందుకు స్వామి రామ్‌దేవ్ ప్రతిరోజూ కపాలభాతి, అనులోమ్-విలోమ్, భస్త్రిక, భ్రమరి, ఉద్గీత్, ఉజ్జయి ప్రాణాయామం చేయాలని సూచించారు. ఈ యోగాసనాలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి పనికొస్తాయి.

4) వీటిని తేనెతో కలిపి తాగాలి

శరీరంలో పెరిగిన చక్కెర స్థాయిని నియంత్రించడానికి ఉల్లిపాయ రసం, నిమ్మరసం, అల్లం రసం, వెల్లుల్లి రసం ఒక్కొక్క చెంచా తీసుకుని బాగా ఉడికించి చిక్కగా చేసుకోవాలి. తరువాత అందులో సమాన పరిమాణంలో తేనె కలిపి పక్కన పెట్టుకోండి. రోజూ ఒక చెంచా తాగుతూ ఉండండి. ఇది దయాబెటిస్‌తో పాటు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

5) ఈ రసం ప్రయోజనకరంగా ఉంటుంది

మధుమేహాన్ని ఎదుర్కోవడానికి స్వామి రామ్‌దేవ్ వివిధ నివారణలను తెలిపారు. ఒక కాకరకాయ, ఒక దోసకాయ, ఒక టమోటాతో పాటు 10-12 సతత హరిత పువ్వులు, కొంత కలబంద, అశ్వగంధ, తులసి, ఉసిరి, తిప్పతీగ కలిపి రసం తయారు చేసుకోవాలి. ఈ ద్రావణాన్ని రోజూ పరగడుపునే ఖాళీ కడుపుతో తాగాలి. ఒకవేళ మీకు అన్ని పదార్థాలు అందుబాటులో లేకపోతే దోసకాయ, కాకరకాయ, టమోటాలతో కూడా రసం తయారు చేసుకోవచ్చు.